జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 30 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 68 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

94402 31967

# ఫోన్ ట్యాపింగ్ కేసు: చార్జిషీట్?



**తుది అభియోగపత్రాలను అక్టోబర్ 6 లేదా 9న నాంపల్లి కోర్టులో దాఖలు**

**ఫోన్ ట్యాపింగ్ కేసులో తుది చార్జిషీట్ సిద్ధం..**

**నిందితుల జాబితాలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు**

**ప్రధాన నిందితుడిగా కొనసాగనున్న ప్రభాకర్‌రావు.. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి నుంచి వాంగ్మూలం**

హైదరాబాద్:

రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తును స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) పూర్తి చేసింది. ప్రస్తుతం న్యాయ నిపుణులు, ముఖ్యమంత్రి కార్యాలయం పరిశీలనలో ఉన్న తుది అభియోగపత్రాలను అక్టోబర్ 6 లేదా 9న నాంపల్లి కోర్టులో దాఖలు చేయనున్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కీలక నేత హరీశ్‌రావుతోపాటు ఎమ్మెల్సీ నవీన్‌రావులను నిందితుల జాబితాలో చేర్చారు. ఇప్పటికే ఓ మాజీ డీజీపీ, ప్రస్తుత డీజీ స్థాయి అధికారుల నుంచి వాంగ్మూలాలు నమోదు చేసిన సిట్ అధికారులు త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి నుంచి సాక్షిగా వాంగ్మూలం నమోదు చేయనున్నారని సమాచారం. రేవంత్‌రెడ్డి ఎంపీగా, పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు పలుమార్లు ఫోన్ ట్యాపింగ్‌పై వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ప్రభుత్వం ట్యాప్ చేసిందని అనేక బహిరంగ సభల్లో ఆరోపించారు. సిట్ దర్యాప్తులోనూ దీనికి సంబంధించి కీలక ఆధారాలు లభించాయి. ఈ నేపథ్యంలోనే ఆయన నుంచి వాంగ్మూలం నమోదు చేయడం అనివార్యమని సిట్ నిర్ణయించింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 నవంబర్ 15 నుంచి 30 మధ్య జరిగిన ట్యాపింగ్‌పైనే అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టారు. ఈ కాలంలో మొత్తం 4,013 మందిపై ఎస్ఐబీ నిఘా ఉంచినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. వీరిలో 618 మంది సంభాషణల్ని రికార్డు చేసినట్లు దర్యాప్తు అధికారులు ఆధారాలు సేకరించారు. వీటి ఆధారంగానే ఎస్ఐబీ మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావును ప్రశ్నించారు. తాను అప్పటి డీజీపీ, నిఘా విభాగం అధిపతి ఆదేశాల మేరకు పని చేశానని చెప్పారు. ఈ నేపథ్యంలోనే నాటి అదనపు డీజీ వాంగ్మూలాలనూ సేకరించారు. గతంలో సీఎంఓ, హోంశాఖల్లో పని చేసిన వారి నుంచి వివరాలు సేకరించారు. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాల ఆధారంగా వందల మంది సాక్షుల నుంచి వాంగ్మూలాలు నమోదు చేశారు. ఇవన్నీ క్రోడీకరించి నిందితుల తుది జాబితాను రూపొందించారు. ఆ సమయంలో ఐజీ ర్యాంకులో అనేక మంది అధికారులు అందుబాటులో ఉన్నా ప్రభాకర్‌రావును కీలక పోస్టులో కొనసాగించడం, ఆయనకు పదేపదే ఎక్స్‌టెన్షన్ ఇవ్వడాన్ని క్విడ్ ప్రోకోగా సిట్ పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ ఎక్స్‌టెన్షన్‌కు బాధ్యుడిగా నాటి సీఎం కేసీఆర్‌ను నిందితుల జాబితాలో చేర్చింది. మరోపక్క 2018 డిసెంబర్ నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ ట్యాపింగ్ ద్వారా ఎలక్టోరల్ బాండ్లు ఖరీదు చేయించారని ఆరోపిస్తున్న సిట్.. ఆయన్ను నిందితుడిగా చేర్చింది. సిద్ధిపేట, ఇతర ఎన్నికలకు సంబంధించి కొన్ని ఫోన్ నంబర్లను ట్యాపింగ్‌కు సిఫార్సు చేశారనే ఆరోపణలపై హరీశ్‌రావు, నవీన్‌రావులను నిందితులుగా పేర్కొంది. ఈ కేసులో ఆది నుంచి ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావును అలాగే కొనసాగించనున్నారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావు సైతం నిందితులుగా ఉంటారు.

## 10 ఏండ్లు కేటీఆర్ మంత్రిగా ఉండి ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం సమంజసం కాదు



**రాజేంద్రనగర్ నియోజకవర్గం భూముల గురించి అనేకమార్లు కేసీఆర్ ను కలిశాను**

**గోల్డ్ స్టోన్ ప్రసాద్ తో మీకు 50 ఎకరాలకు భూమి బేరసారాలు కుదిరింది నిజం కాదా**

**బేరం కుదిరితే మిగతా రైతులకు పట్టా బుక్కులు ఇస్తామన్నది నిజం కాదా**

## అందరి భాగస్వామ్యంతోనే ప్రజాపాలన సాధ్యం



**చెబితేనే పనులు చేస్తామనే ధోరణిని వీడనాడాలి...**

**అధికారులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నిర్దేశం..**

**ప్రభుత్వ నిర్దేశం మేరకు కరెంటు సరఫరా జరగాలని ఆదేశం..**

**దోపిడి చేసే ప్రైవేటు ఆస్పత్రులకు కళ్లెం వేయాల్సి ఉందన్న ఎమ్మెల్యే..**

**ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచన...**

**ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష..**

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి:ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతోనే ప్రజాపాలన సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు.

## కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యా అస్తవ్యస్తం

**మహిళలకు విద్యార్థినిలకు భద్రత కరువు.!**

**ఫిర్యాదులు చేసిన స్పందించని అధికారులు.?**

**వారిపై చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి.?**

**సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





## కమ్మదనం గురుకులంలో తాగునీటి సమస్యకు త్వరలో పరిష్కారం

**వారంలోగా నీటి ట్యాంకు ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే.. సమస్యలపై ఆరా**

# 10 ఏండ్లు కేటీఆర్ మంత్రిగా ఉండి ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం సమంజసం కాదు

**రాజేంద్రనగర్ నియోజకవర్గం భూముల గురించి అనేకమార్లు కేసీఆర్ ను కలిశాను**

**గోల్డ్ స్టోన్ ప్రసాద్ తో మీకు 50 ఎకరాలకు భూమి బేరసారాలు కుదిరింది నిజం కాదా**

**బేరం కుదిరితే మిగతా రైతులకు పట్టా బుక్కులు ఇస్తామన్నది నిజం కాదా**

**15 సంవత్సరాలుగా మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి ఉండి ఏ ఒక్క రైతుకు న్యాయం చేయలేదు**

**బహాదుర్ గూడ రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వంలోని న్యాయం జరుగుతుంది**

**ఎదుటివారి గురించి మాట్లాడేటప్పుడు గతం తెలుసుకొని మాట్లాడాలి**

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** 10 సంవత్సరాలు కేటీఆర్ మంత్రిగా ఉండి ఓ ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం సమంజసం కాదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడారు. నాలుగు పర్యాయాలు రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు. గత 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా ఉన్న మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పుడు తాను ఎప్పుడు రైతుల గురించి మాట్లాడే లేదని తనపై అసత్య ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం బహాదుర్ గూడ,కొత్వాల్ గూడ,ఘాన్సీమియా గూడ,రాజేంద్రనగర్ మండలం హనుమాన్ నగర్ బస్తీకి సంబంధించిన నిరుపేదల గురించి రైతులకు బస్సులు వాసులకు న్యాయం చేయాలని కోరుతూ అసెంబ్లీలో కూడా చర్చించడం జరిగిందన్నారు. అనేక మాలరు వినతి పత్రాలు కూడా ఇచ్చానని పేర్కొన్నారు. ఇదంతా అప్పుడు మంత్రిగా ఉన్న కేటీఆర్ మరిచిపోయారని గుర్తు చేశారు.బహాదుర్ గూడలో ఉన్న భూముల విషయంలో గోల్డ్ స్టోన్ ప్రసాద్ వద్ద 50 ఎకరాల భూమి తమకి ఇస్తే మిగతా వారికి పట్టా పాస్ పుస్తకాలు ఇస్తామని భేరాసారాలు కుదుర్చుకున్నది మీరు కాదా అన్నారు. అప్పుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ గవర్నమెంట్ రాకపోవడంతో ఇదంతా నిలిచిపోయిందన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గత 15 ఏళ్లుగా మంత్రిగా చేశారు. కానీ ఏ ఒక్కరోజు కూడా శంషాబాద్ మండలంలోని రైతులకు న్యాయం చేసిందా అన్నారు. వారు కూడా తనపై మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అన్నారు. సుల్తాన్ పల్లి లో ఉన్న భూములు విషయంలో రైతులు ఇబ్బంది పడుతుంటే వారికి న్యాయం చేయాలని ఉద్దేశంతోనే తాను వెళ్ళాన్ని తప్ప తనకు ఆ భూములతో ఎలాంటి సంబంధం లేదన్నారు. బహాదుర్ గూడ కు సంబంధించిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోనే న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగే వరకు తాను కృషి చేస్తానన్నారు. గతంలో తాను రైతుల సమస్య గురించి పరిష్కరించినప్పుడు ఇప్పుడు మాట్లాడిన కేటీఆర్ ఎమ్మెల్యే ఎప్పుడు కలిసిన రైతుల భూముల సమస్యలు పరిష్కరించాలని కోరుతారని అనేకమార్లు మీడియా సమావేశంలో మాట్లాడాలని గుర్తు చేశారు. బుల్లెట్ ట్రైన్ హబ్కు తీసుకునే 650 ఎకరాలలో ఎకరాకు 500 గజాల చొప్పున ప్రభుత్వం ఇస్తానంటే దానిని 600 గజాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరడం జరిగిందన్నారు. అంతే కాకుండా మిగతా 600 ఎకరాల పట్టా భూములకు వారికి పట్టా పాస్ పుస్తకాలు ఇప్పియడం కూడా జరుగుతుందన్నారు. రైతులను ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, అప్పటి ఆర్డీఓ చంద్రకళ ద్వారా స్వయంగా కలిసి పరిష్కారం చూపాలని కోరాను. తహసీల్దార్ నుండి కలెక్టర్ కు మరియు కమిషనర్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ వారికి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ నా దగ్గర స్పష్టమైన ఆధారాలతో ఉన్నాయి. ఈ ఆధారాలన్నీ చూస్తే నేను ఎంతలా ప్రయత్నించానో మీకు అర్థమవుతుంది.కేవలం రాజకీయ లబ్ధి కోసం నాపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల సర్పంచ్ల పురం అధ్యక్షుడు కోటేశ్వర్ గౌడ్, సర్పంచులు రాంగోపాల్, రవీందర్ నాయక్,బిక్షపతి, రవి నాయక్, శంషాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్,కొత్వాల్ గూడ డివిజన్ అధ్యక్షుడు బొబ్బిలి శేఖర్, శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, నాయకులు గణేష్ గుప్తా,నీరటీ రాజు,మహేందర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, సిద్దేశ్వర ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి వెంకటేష్ గౌడ్, దవణాకర్ గౌడ్, గోపాల్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, నీరట్ శేఖర్,ప్రభు సాగర్,రాజ్ కుమార్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కమ్మదనం గురుకులంలో తాగునీటి సమస్యకు త్వరలో పరిష్కారం

**వారంలోగా నీటి ట్యాంకు ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే.. సమస్యలపై ఆరా**



షాద్ నగర్,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సందర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శారదతో మాట్లాడి విద్యార్థులకు అందుతున్న విద్య, వసతులతో పాటు పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లోగా విద్యార్థుల కోసం నీటి ట్యాంకును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలలోని ఇతర సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కేశంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్మగళ్ల రమేష్, వెలిజర్ల సర్పంచ్ ఆర్. బాబు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ. కరణకర్, గిరిజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీనునాయక్, ఎస్సీ విభాగం నేత జాంగారి రవి, కాంగ్రెస్ నాయకులు, గురుకుల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్య ఆసియాతో దక్షిణ భారతదేశ కనెక్టివిటీని మరింత బలోపేతం చేసిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం

**హైదరాబాద్--తాష్కెంట్ మధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్), ఉజ్బెకిస్తాన్ రాజధాని తాష్కెంట్ మరియు హైదరాబాద్ మధ్య సెంట్రమ్ ఎయిర్ నూతన విమాన సర్వీసును ప్రారంభించడం ద్వారా అంతర్జాతీయ కనెక్టివిటీ విస్తరణలో మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది. ఈ కొత్త విమాన మార్గం ద్వారా దక్షిణ భారతదేశం మరియు మధ్య ఆసియా మధ్య తొలిసారిగా నేరుగా విమాన కనెక్టివిటీ ఏర్పడింది. దీంతో హైదరాబాద్ విమానాశ్రయం కీలకమైన అంతర్జాతీయ గేట్‌వేగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ప్రారంభమైన తొలి విమాన సర్వీసుకు జీహెచ్ఐఏఎల్, సెంట్రమ్ ఎయిర్ మరియు ఇతర భాగస్వామ్య సంస్థలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.

**శంషాబాద్ ఎయిర్పోర్ట్ సీఈఓ, కధీర్ కధీరవన్ మాట్లాడుతూ**

సాంకేతికత, వ్యాపారం, ఆవిష్కరణలకు గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందుతున్న అంతర్జాతీయ మార్కెట్లకు నేరుగా విమాన కనెక్టివిటీ అవసరం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రముఖ వైద్య పర్యాటక గమ్యస్థానాల్లో ఒకటైన హైదరాబాద్, అత్యాధునిక వైద్యం మరియు ప్రత్యేక వైద్య సేవలను పొందేందుకు అంతర్జాతీయ రోగులను ఆకర్షిస్తోంది.




జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో, హైదరాబాద్‌తో పాటు దక్షిణ భారతదేశాన్ని ప్రపంచంలోని కీలక గమ్యస్థానాలతో అనుసంధానించేందుకు మేము నిరంతరం కట్టుబడి ఉన్నాము. తద్వారా వాణిజ్యం, భాగస్వామ్యాలు, సాంస్కృతిక మార్పిడులకు కొత్త అవకాశాలను సృష్టించడంతో పాటు ఈ ప్రాంతం నిరంతర అభివృద్ధికి మద్దతు అందిస్తున్నామని అన్నారు. హైదరాబాద్--తాష్కెంట్ విమాన సర్వీసు ప్రారంభం దక్షిణ భారతదేశ అంతర్జాతీయ కనెక్టివిటీని విస్తరించడంతో పాటు మధ్య ఆసియాతో నేరుగా అనుసంధానం ఏర్పరచడంలో ఒక ముఖ్యమైన ముందడుగు. దక్షిణ భారతదేశంలో తన తొలి గమ్యస్థానంగా హైదరాబాద్‌ను ఎంచుకుని, ఇక్కడి నుంచి సర్వీసులను ప్రారంభించిన సెంట్రమ్ ఎయిర్‌కు స్వాగతం పలకడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ కొత్త విమాన మార్గం భారత్ మరియు ఉజ్బెకిస్తాన్ మధ్య వ్యాపారం, పర్యాటకం, విద్య, సాంస్కృతిక మార్పిడులకు కొత్త అవకాశాలను సృష్టించడంతో పాటు ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

**ఏరోప్రైమ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఔ సీఈఓ అభిషేక్ గోయల్ మాట్లాడుతూ**

హైదరాబాద్--తాష్కెంట్ విమాన సర్వీసు ప్రారంభంతో సెంట్రమ్ ఎయిర్ భారతదేశ విమాన నెట్‌వర్క్ మరో కీలకమైన ముందడుగు వేసినందుకు మేము ఎంతో సంతోషిస్తున్నాము. ఢిల్లీతో ప్రారంభమైన సెంట్రమ్ ఎయిర్ నెట్‌వర్క్‌లో హైదరాబాద్ సహజమైన, ఆకర్షణీయమైన తదుపరి గమ్యస్థానంగా చేరింది. వ్యాపార, విశ్రాంతి ప్రయాణాలకు మంచి అవకాశాలు ఉన్న మార్కెట్‌కు ఈ సర్వీసు నేరుగా కనెక్టివిటీని అందిస్తుంది. ఏరోప్రైమ్ తరపున ఈ ప్రారంభం మాకు ప్రత్యేకమైన ప్రాధాన్యత కలిగినది. భారతదేశంలో సెంట్రమ్ ఎయిర్ కార్యకలాపాలను అభివృద్ధి చేయడంలో మేము సన్నిహితంగా భాగస్వాములమయ్యాము. ఢిల్లీ నుంచి ప్రారంభమైన నెట్‌వర్క్ తక్కువ వ్యవధిలోనే హైదరాబాద్‌కు విస్తరించడం భారత మార్కెట్‌లో మేము చూస్తున్న అవకాశాలకు బలమైన ప్రతిబింబం. హైదరాబాద్ నుంచి వారానికి రెండు విమాన సర్వీసులతో తెలంగాణతో పాటు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు తాష్కెంట్ మరియు మధ్య ఆసియాకు సౌకర్యవంతమైన నేరుగా చేరుకునే మార్గం అందుబాటులోకి వచ్చింది. ఇది కేవలం కొత్త విమాన మార్గం చేరిక మాత్రమే కాదు; భారత్ మరియు మధ్య ఆసియా మధ్య మరింత బలమైన విమాన కనెక్టివిటీని నిర్మించే దిశగా మరో ముందడుగు. ఈ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించేందుకు సెంట్రమ్ ఎయిర్‌తో కలిసి పనిచేయాలని, భారతీయ ప్రయాణికులకు మరిన్ని గమ్యస్థానాలు, అవకాశాలు, ప్రయాణ ఎంపికలను అందించాలని మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.

# గుండె ఆరోగ్యంపై మేడ్చల్‌లో అవగాహన బాట



**మేడ్చల్, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి:** ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడిసిటి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో తెలంగాణలోని పలు పట్టణాల్లో వారం రోజులుగా నిర్వహించిన వాకథాన్ మంగళవారం మేడ్చల్ పట్టణంలో ముగిసింది. సెప్టెంబర్ 24న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం భువనగిరి, అలియాబాద్, ఎంసీపల్లి, గజ్వేల్, తూప్రాన్, చేర్యాల, చేగుంట, ఘన్‌పూర్ మీదుగా మేడ్చల్‌కు చేరుకుంది. మేడ్చల్‌లోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద ప్రారంభమైన వాకథాన్ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా వివేకానంద విగ్రహం వరకు సాగి తిరిగి ఆసుపత్రి వద్ద ముగిసింది. మెడిసిటి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఐనిష్ మర్చంట్ జెండా ఊపి వాకథాన్‌ను ప్రారంభించారు. మెడినోవా, మెడిసిటి ఆసుపత్రుల సిబ్బందితో పాటు మేడ్చల్‌లోని స్ఫూర్తి కళాశాల, ఎలివేట్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐనిష్ మర్చంట్ మాట్లాడుతూ గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. నిత్యం వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, మానసిక ఒత్తిడికి దూరంగా ఉండడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చన్నారు. గుండెకు సంబంధించిన ఏవైనా అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యులు మాట్లాడుతూ ఆహారంలో ఉప్పు వినియోగాన్ని తగ్గించడం, మద్యానికి దూరంగా ఉండడం, తగినంత నిద్రపోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డా. కుషాల్ సారంగత్, డా. రవి కుమార్, డా. మాధవ రెడ్డి, డా. ఫైజుద్దీన్, డా. మనోజ్ కుమార్, డా. వంశీకృష్ణ, డా. నవీన్ కుమార్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 30న సోల్వేజ్ స్మార్ట్ ఎలక్ట్రానిక్స్ ఐపీఓ ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** సోల్వేజ్ స్మార్ట్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఐపీఓ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 5 వరకు కొనసాగనుందని సోల్వేజ్ స్మార్ట్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఉమేష్ కుమార్ అగర్వాల్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రీమియం ఆడియో, వీడియో, హోమ్ ఆటోమేషన్ విభాగాల్లో మార్కెట్ ఉనికిని, వినియోగదారుల అనుభవాన్ని విస్తరించడమే లక్ష్యమన్నారు. బీఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌లో లిస్టింగ్‌కు ప్రతిపాదించిన ఈ ఇష్యూలో రూ.55 ధరతో 39.60 లక్షల షేర్ల ద్వారా రూ.21.78 కోట్లు సమీకరించనుందని తెలిపారు. మార్కెట్ లాట్ 2 వేల షేర్లు కాగా, రిటైల్ పెట్టుబడిదారుల కనీస దరఖాస్తు రూ.2.20 లక్షలుగా పేర్కొన్నారు. ఫిన్‌షోర్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.

# ఈవెన్షన్స్ ఐపీఓ ద్వారా ఆర్థిక పునాది బలోపేతం

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** ఎంఐసిఇ, కార్పొరేట్ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఈవెన్షన్స్ లిమిటెడ్ ఐపీఓ సెప్టెంబర్ 30న ప్రారంభమై అక్టోబర్ 5న ముగియనుందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రవి రాజక్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐపీఓ ద్వారా ఆర్థిక పునాదిని బలోపేతం చేసుకుని, వర్కింగ్ క్యాపిటల్, వ్యాపార విస్తరణకు మద్దతు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎన్ఎస్ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫామ్‌పై లిస్టింగ్ కానున్న ఈ ఇష్యూ ద్వారా కంపెనీ రూ.38.12 కోట్లు సమీకరించనున్నట్లు చెప్పారు. మొత్తం 32,30,400 ఈక్విటీ షేర్లను రూ.112-118 ధరల శ్రేణిలో ఆఫర్ చేస్తోందన్నారు. మార్కెట్ లాట్ 1,200 షేర్లు కాగా, రిటైల్ పెట్టుబడిదారులకు కనీసం 2 లాట్లు, హెచ్ఎన్ఐలకు 3 లాట్లు అవసరం అన్నారు. కార్పొరేట్ ప్రొఫెషనల్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా, ముద్ర ఆర్టీఏ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.

# మాల్‌లో రన్నింగ్ ట్రాక్‌గా మారిన ఇనార్బిట్ మాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** ఇనార్బిట్ మాల్ విశాఖపట్నంలో సోల్‌మేట్స్ రన్ క్లబ్ భాగస్వామ్యంతో 'ది గ్రేట్ మాల్ రన్' నిర్వహించినట్లు నిర్వాహకులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 120 మంది, ప్రధానంగా జెన్ జెడ్, జెన్ ఆల్ఫా యువత, తెల్లవారుజామున మాల్ కారిడార్లలో రన్‌లో పాల్గొన్నట్లు చెప్పారు. అనంతరం టైమ్‌జోన్‌లో ఆర్కేడ్ గేమింగ్ అనుభవం కల్పించారని తెలిపారు. ఫిట్‌నెస్ ఛాలెంజ్‌ల విజేతలకు టెక్నోస్పోర్ట్స్ హ్యాంపర్లు, థర్డ్ వేవ్ కాఫీ, అరకు వ్యాలీ కాఫీ, ఫరెవర్ న్యూ, టైమ్‌జోన్ తదితర భాగస్వామ్య బ్రాండ్ల వోచర్లు అందించినట్లు తెలిపారు. ఫిట్‌నెస్, కమ్యూనిటీ, వినోదాన్ని మేళవించిన ఈ కార్యక్రమం మాల్స్ సామాజిక అనుసంధాన వేదికలుగా మారుతున్న తీరును చాటిందని తెలిపారు.

# వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అవగాహన వాక్



**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ లో గుండె ఆరోగ్యంపై అవగాహన నడకలు నిర్వహించింది. 'టైమ్ టు బ్రేకప్' ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ధూమపానం, అనారోగ్యకర ఆహారం, కదలికలేని జీవనశైలి, నిద్రలేమి, ఒత్తిడి, ఆరోగ్య పరీక్షల నిర్లక్ష్యానికి స్వస్తి చెప్పాలని వైద్యులు సూచించారు. హైటెక్ సిటీలో 2 కి.మీ. నడక, మలక్‌పేటలో స్థానికులతో అవగాహన నడక, ముషీరాబాద్‌లో కేర్ హాస్పిటల్స్ నుంచి గాంధీ ఆసుపత్రి వరకు నడక నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కేర్ హాస్పిటల్స్ రీజినల్ డైరెక్టర్ కార్డియాలజీ డా.గుల్లా సూర్యప్రకాశ్, డా.కృష్ణమోహన్, డా.నవీన్ కుమార్, డా.భవానీ ప్రసాద్, ప్రవీణ్ కుమార్

# మౌలిక వసతుల కల్పననే లక్ష్యంగా పనిచేస్తున్నాం

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి )** సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి విజయ దుర్గా కాలనీలో దాదాపు 90 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు మెరుగైన మౌనిక వసతులను కల్పించాలనే లక్ష్యంతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. శివారు ప్రాంతాలలో రోజురోజుకు వెలుస్తున్నాను నూతన కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో చేపట్టి మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజయ దుర్గ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. రమణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్యాంసింగ్, ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సభ్యులు ఎస్. రాకేష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, సుమన్, వైయస్, బి. సందీప్, విశ్వనాథ రెడ్డి, వినోద్, శివ నాగరాజు, యుగంధర్, దుర్గాప్రసాద్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అభిషేక్ రెడ్డి, సలీం, చంద్రగిరి సతీష్, నాయకులు సాంబశివరెడ్డి, శ్రీకర్ గుప్తా,



మధుసూదన్ రెడ్డి, స్వామి, దశరథ, ముత్యాలు, చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి, మహిళా నాయకురాలు లతా రెడ్డి, కృష్ణ మంజరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కు అందజేసిన కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని పి.పి. నగర్‌కు చెందిన సుజాత కుమార్తె సంధ్య రాణికి ఇటీవల వివాహం అయిన సందర్భంగా వారికి మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కును కేకేఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ సోమవారం షాపూర్ నగర్‌లోని వారి నివాసంలో కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మీ ఆర్థిక సహాయం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యా అస్తవ్యస్తం.

మహిళలకు విద్యార్థినిలకు భద్రత కరువు.!
ఫిర్యాదులు చేసిన స్పందించని అధికారులు.?
వారిపై చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి.?
సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి:** విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఘటనపై తక్షణమే స్పందించి, సంబంధిత అధికారుల నుంచి నివేదిక తెప్పించుకుని, విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలని సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చర్లపటేల్‌గూడ బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలో, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహిళా సిబ్బంది, విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించాడని, విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన, ఇచ్చిన ఫిర్యాదులపై స్పందించని విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధి తీరుపై సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పాఠశాలలో నెలకొన్న పరిస్థితులు...?**

చర్లపటేల్‌గూడలోని బీసీ, మైనారిటీ గురుకుల క్యాంపస్‌లో విద్యార్థుల భద్రతకు సంబంధించిన తీవ్ర ఆరోపణలు, లైంగిక వేధింపులపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి లిసబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ శ్రీలతతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న పరిస్థితులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఫిర్యాదులు చేసిన స్పందించని అధికారులు....?**

విద్యార్థులు, సిబ్బంది నుంచి, సమస్యలపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తగిన స్థాయిలో స్పందించకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని వారు స్పష్టం చేశారు.

**చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి...?**

విద్యార్థులపై లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు నిజమైతే, వాటిపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న డాటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న వ్యక్తి ఈ రోజు బీఆర్ఎస్ బృందం వస్తుందని తెలిసి క్యాంపస్ కు రాకుండా తప్పించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు, అలాగే మహిళల క్యాంపస్ లో పురుష సిబ్బందిని ఎలా నియమించారని ప్రశ్నించారు. విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఘటనపై తక్షణమే స్పందించి, సంబంధిత అధికారుల నుంచి నివేదిక తెప్పించుకుని, విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించాలని సబితా ఇంద్రారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు

# గాజులరామారం సర్కిల్‌లో కీలక మౌలిక వసతుల పనులపై కమిషనర్ జి. సృజన క్షేత్రస్థాయి తనిఖీ

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి )** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డ్ర్ . జి. సృజన ఐ ఏ ఎస్ ,కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్ ఐ ఏ ఎస్ తో కలిసి కీలకమైన పౌర మౌలిక సదుపాయాల పనులను సమీక్షించడానికి గాజులరామారం సర్కిల్-57 లో మంగళవారం ఉదయం క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు.నమూనా స్మశానవాటిక కళావతి నగర్,షాపూర్ నగర్ వార్డు (291)ప్రతిపాదిత గ్యాలరీ, టాయిలెట్ కాంప్లెక్స్, పరిపాలనా భవనం, నడక మార్గాలు మరియు అంతిమ కార్యాలు నిర్వహించే ప్రాంగణంతో సహా ప్రతిపాదిత నమూనా స్మశానవాటికను తనిఖీ చేశారు.గాజులరామారం సర్కిల్ కార్యాలయం ప్రతిపాదిత కొత్త సర్కిల్ కార్యాలయ భవనం మరియు ప్రణాళికను సమీక్షించి, పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు.గాజులరామారం క్రీడా సముదాయం ఈ సముదాయాన్ని వీలైనంత త్వరగా కార్యాచరణలోకి తీసుకురావాలని, స్విమ్మింగ్ మరియు స్కేటింగ్ వంటి అదనపు సౌకర్యాలను కల్పించాలని కమిషనర్ అధికారులకు సూచించారు ప్రతిపాదిత పనులను ముందుకు తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో సకాలంలో తదుపరి చర్యలు తీసుకునేలా చూడాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యూ .వెంకట్ రాములు ,ఈ ఈ గోవర్ధన్ గౌడ్ , డి వై .ఈ ఈ (ఎస్ ) నిఖిల్ రెడ్డి , ఏసీపీ సుమిత్ర ,డి వై .ఈ ఈ (ఇంజిగ్ ) మహదేవ్ అనురాగ్ ,యూ బి డి మేనేజర్ విజయరాణి ,సంబంధిత అధికారులు మరియు సర్కిల్ సిబ్బంది హాజరు అయ్యారు .

# యాంటీమైక్రోబయల్ నిరోధకతను ఎదుర్కొందాం.

## సురక్షిత ఔషధ వినియోగంపై అవగాహనతోనే ప్రజారోగ్య పరిరక్షణ -- ఫార్మసీ విభాగం, కేజీఆర్ఐటీఎం




**రాంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా కేజీఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (కేజీఆర్ఐటీఎం) ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో "యాంటీమైక్రోబయల్ నిరోధకతను ఎదుర్కొందాం" అనే అంశంపై ఒకరోజు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. యాంటీబయాటిక్స్ బాధ్యతాయుత వినియోగం, సురక్షిత ఔషధ వినియోగం, యాంటీమైక్రోబయల్ నిరోధకత వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు, అధ్యాపకులు మరియు సమాజంలో అవగాహన కల్పించడం సదస్సు ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.సదస్సు ప్రారంభంలో ఫార్మసీ విభాగం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్ ప్రసంగిస్తూ ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఔషధాలపై సరైన అవగాహన కల్పించడంతో పాటు వాటిని బాధ్యతాయుతంగా వినియోగించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచన మేరకు మాత్రమే ఉపయోగించాలని, వాటి అనవసర వినియోగాన్ని నివారించడం ద్వారా యాంటీమైక్రోబయల్ నిరోధకతను నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.అనంతరం ఫార్మసీ విభాగం వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్. శిల్పిక "యాంటీమైక్రోబయల్ నిరోధకతను ఎదుర్కొందాం" అనే ప్రధాన అంశంపై విశదమైన అవగాహన ప్రసంగం అందించారు. యాంటీబయాటిక్స్ అనవసర వినియోగం, వైద్యుల సూచనలు పాటించకపోవడం, నిర్ణీత మోతాదు మరియు కాలవ్యవధిని పాటించకపోవడం వంటి కారణాలు యాంటీమైక్రోబయల్ నిరోధకత పెరగడానికి దారితీసే అవకాశాలను ఆమె వివరించారు. సురక్షిత ఔషధ వినియోగం, యాంటీబయాటిక్స్ సరైన వినియోగం, ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ఫార్మసిస్టుల బాధ్యతలను వివరించారు.తదుపరి ఆర్ఎస్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. డి. రాహుల్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. యాంటీమైక్రోబయల్ నిరోధకత వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, యాంటీబయాటిక్స్‌ను అవసరమైన సందర్భాల్లో మాత్రమే వినియోగించాల్సిన ఆవశ్యకత, వైద్యుల సలహాలను పాటించాల్సిన ప్రాముఖ్యతపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజారోగ్య పరిరక్షణలో వైద్యులు, ఫార్మసిస్టులు, ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.కార్యక్రమానికి ముందు డా. ఐ. నీలం ఫార్మసీ విభాగం పరిచయాన్ని అందిస్తూ విభాగం చేపడుతున్న విద్యా, శిక్షణ, పరిశోధన మరియు ప్రజా అవగాహన కార్యక్రమాలను వివరించారు.ఈ కార్యక్రమాన్ని కార్యక్రమ ఇన్‌చార్జి ఐ. నాగరాజు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కేజీఆర్ విద్యార్థి మండలి సభ్యులు, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమంలో డా. పి. సింధూజ, బి. శ్రావంతి, టి. సుసాన్ సృజన, కె. కిషోర్, ఆర్. అంజలితో పాటు ఇతర అధ్యాపకులు, సిబ్బంది చురుకుగా పాల్గొని సదస్సు విజయవంతం కావడానికి కృషి చేశారు.అనంతరం ముఖ్య అతిథి డా. డి. రాహుల్ను ఫార్మసీ విభాగం తరపున ఘనంగా




సన్మానించారు. కార్యక్రమం ముగింపులో డా. ఎస్. రాధిక కృతజ్ఞతలు తెలిపారు. సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ముఖ్య అతిథి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. చివరగా ముఖ్య అతిథి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి సమూహ చిత్రాన్ని తీసుకున్నారు. ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ సదస్సు ద్వారా యాంటీబయాటిక్స్ బాధ్యతాయుత వినియోగం, సురక్షిత ఔషధ వినియోగం, యాంటీమైక్రోబయల్ నిరోధకత నివారణపై విద్యార్థుల్లో, సమాజంలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేశారు.

# శంషాబాద్ లో రేషన్ డీలర్లకు స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రేషన్ డీలర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణ,శంషాబాద్ డిప్యూటీ తహసీల్దార్ వాణి రేషన్ డీలర్లకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు పాల్గొన్నారు.
అనంతరం వినియోగం మరియు ప్రభుత్వ రేషన్ సేవలపై అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆస్పత్రిలో ఘనంగా 'వరల్డ్ హార్ట్ డే' -- గుండె ఆరోగ్యానికి అవగాహన సదస్సు






**ఉప్పల్,సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి:** ప్రపంచ గుండె ('వరల్డ్ హార్ట్ డే'దినోత్సవాన్ని) పురస్కరించుకుని హైదరాబాద్ ఆర్టీసీ ఆస్పత్రిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమకాలీన సమాజంలో మారుతున్న జీవనశైలి, విపరీతమైన ఒత్తిడి వల్ల పెరుగుతున్న గుండె సంబంధిత సమస్యలపై ప్రజలకు రోగులకు సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ అండ్ సీఎమ్ఓ డాక్టర్ శైలజా మూర్తి మాట్లాడుతూ, సమాజంలో గుండె ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించడం ప్రతి ఒక్కరినీ ఆరోగ్యవంతమైన జీవనవిధానం వైపు మళ్లించడమే ఈ అవగాహన కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఏటా ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆస్పత్రి తరఫున ప్రజల్లో చైతన్యం నింపేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నా మని చెప్పారు. మారుతున్న జీవనశైలిలో గుండె సంరక్షణ అనేది కేవలం చికిత్సకే పరిమితం కాకూడదని, నివారణే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగాలని డాక్టర్ శైలజా మూర్తి పిలుపు నిచ్చారు. తమ ఆస్పత్రిలో అన్ని వర్గాల వారికి నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించ డానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు.గుండె జబ్బు లను ముందస్తుగా నివారించే మార్గాలు వ్యాధి బారిన పడితే అందుబాటులో ఉన్న అధునా తన చికిత్సలపై ఆమె వివరించారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక లేదా యోగా చేయడం, నూనె ఉప్పు పదార్థాలను తగ్గించి సమతులాహారం తీసుకోవడం, పొగతాగడం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా గుండెను సురక్షితంగా ఉంచుకోవచ్చని... 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. మెడికల్ ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ అడ్మిన్ డాక్టర్ శ్రీనివాస్, కార్డియాలజిస్టులు డాక్టర్ రేణుక, డాక్టర్ రామ్మోహన్, పలువురు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవుళ్లపై రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి,

**ఉప్పల్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**
**ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర**

**ఉప్పల్,సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి** :హిందూ దేవుళ్లను రాజకీయాలకు ఉపయోగిస్తూ హిందూ సమాజంలో విభజనలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ బీజేపీ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫణింద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ కార్యకర్తలు,సీఎం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా మార్నేని ఫణింద్ర మాట్లాడుతు నిన్న న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి"శివుడు పేదల దేవుడు, రాముడు ధనికుల దేవుడు"అంటూ వ్యాఖ్యలు చేయడంతో పాటు ఉత్తర-దక్షిణ ప్రాంతాలను ఆర్య--ద్రావిడ విభజనతో ముడిపెట్టి మాట్లాడటంపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్ మాట్లాడుతు శ్రీరాముడు, పరమశివుడు హిందూ సమాజం మొత్తం ఆరాధించే దైవాలని, వారిని పేద--ధనిక అనే వర్గాలుగా విభజిస్తూ మాట్లాడటం హిందూ సమాజ మనోభావాలను కించపరిచే విధంగా ఉందని బీజేపీ నాయకులు అన్నారు.హిందూ ధర్మాన్ని, హిందువుల మనో భావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.
హిందూ సమాజాన్ని విభజించే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే హిందూ సమాజం ఊరుకోదని వారు హెచ్చరించారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో బిజెపి ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి నామ శ్రవణ్ బీజేవైఎం ఉప్పల అధ్యక్షులు ఆడెపు రమేష్ ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు విద్యాసాగర్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు అభిషేక్ బిజెపి సీనియర్ నాయకులు గడ్డం



సాయికిరణ్ బీజేవైఎం నాయకులు ఆకుల రిషికేష్ అభిరాం రెడ్డి,సాయి వెంకట్ ముదిరాజ్ మనోహర్ రాహుల్ రాజు చింటూ తదితరులు పాల్గొన్నారు

# అందరి భాగస్వామ్యంతోనే ప్రజాపాలన సాధ్యం...

**చెబితేనే పనులు చేస్తామనే ధోరణిని వీడనాడాలి...**
**అధికారులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నిర్దేశం..**
**ప్రభుత్వ నిర్దేశం మేరకు కరెంటు సరఫరా జరగాలని ఆదేశం..**
**దోపిడి చేసే ప్రైవేటు ఆస్పత్రులకు కళ్లెం వేయాల్సి ఉందన్న ఎమ్మెల్యే..**
**ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచన...**
**ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష...**



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**:ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతోనే ప్రజాపాలన సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు పేర్కొన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, సంక్షేమ పథకాల అమలు తీరును ఆరా తీసిన ఎమ్మెల్యే... క్షేత్రస్థాయిలో శాఖల పనితీరుపై కీలక సూచనలు చేశారు. వారంలో ఒక్కసారే కరెంటు మెయింటెన్స్...ప్రభుత్వం చేస్తున్న సరఫరా మేరకు క్షేత్రస్థాయిలో కరెంటు సప్లై జరగాల్సిన అవసరం ఉందని మల్‌రెడ్డి సూచించారు. చిన్నచిన్న పనులకు కరెంటు కట్ చేయటం, పై నుంచి సరఫరా అవుతున్నప్పటికీ వివిధ కారణాలతో సబ్‌స్టేషన్ల వద్ద సరఫరా నిలిపివేస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. ఇకపై తీరు మార్చుకోవాలని చెప్పిన ఎమ్మెల్యే... వారంలో ఒక్కరోజు అది కూడా రెండు గంటలు మాత్రమే మెయింటెనెన్స్‌కు కేటాయించాలని చెప్పారు. మిగతా రోజుల్లో కరెంటు ఆపేస్తే, సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని మల్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ వైద్యసేవలపై ప్రజల్లో అవగాహన పెరగాలి...
ఎంతో అనుభవం కల్గిన డాక్టర్లు, నాణ్యమైన మందులు, అత్యుత్తమ సేవలందిస్తున్నా.... ప్రజలు ఇంకా ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి, దోపిడికి గురవుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామాల్లో అవసరమైతే దండోరా వేయించి, సర్కార్ దవాఖానాల సేవలనుపయోగించుకునేలా సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు చూడాలన్నారు. ఇందుకోసం నాలుగు సబ్‌సెంటర్లలో సేవలందుతుండగా.. ఇబ్రహీంపట్నంలో అత్యున్నత ప్రమాణాలతో ప్రభుత్వాస్పత్రిని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

**పంచాయతీ సెక్రటరీలదే కీలక పాత్ర...**
గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్రగా పేర్కొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి... అన్నిశాఖల పనితీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, నివేదిక రూపొందించాలని చెప్పారు. ఉదయం వీలైనంత త్వరగా గ్రామాలకు చేరుకోవాలని సూచించారు.

**ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం తగదు...**
నియోజకవర్గ పరిధిలోని చెరువులో కుంటలను నాలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఇరిగేషన్ రెవెన్యూ అధికారులపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. భూ అక్రమార్కులు చెరువులు కుంటలను నాలాలను కబ్జా చేసే ప్రయత్నం చేసిన, కబ్జాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.

**అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు**
మైనింగ్ అనుమతులు లేకుండా అక్రమ మట్టి తవ్వకాలు జరిపినట్లైతే మైనింగ్ రెవెన్యూ అధికారులు, పోలీస్ యంత్రాంగం అక్రమార్కులపై నిఘా పెట్టాలని, మట్టితోవ్వకాలు జరిపి అక్రమార్జనకు పాల్పడుతూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అక్రమ వ్యాపారం, డబ్బు వసూళ్లు, ఇతర అక్రమ



కార్యకలాపాలను అడ్డుకునేందుకు అధికారయంత్రాంగం సహకరించాలని కోరారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. కింది స్థాయి అధికారులకు ఎలాంటి ఇబ్బందులున్నా, తన దృష్టికి తీసుకురావాలన్న ఎమ్మెల్యే... అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఎంపీడీవో, ఎంఆర్ఓ, పలు గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హృదయ దినోత్సవ అవగాహన కార్యక్రమము

**తాడిబోయిన రామస్వామి**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ డివిజన్ పరిధిలో గల గోకుల్ ప్లాట్స్ నందు గల డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ కార్యాలయ ఆవరణలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ హృదయ(గుండె) దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని చందానగర్ లో గల ఓమెగా/పి ఆర్ కె హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ భానుకిరణ్ రెడ్డి, (కార్డియాలజిస్ట్) హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ...పర్యావరణంలో వచ్చే పెను మార్పులతో,మారిన జీవనశైలితో మానవుడు గుండె జబ్బులతో సతమవుతున్నాడు. గుండె జబ్బులు రోజురోజుకు అధికమవుతున్నాయి.దీనితో ప్రాణనష్టం, ఆర్థిక నష్టాలు జరుగుతున్నాయి. నష్ట నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ వారు సంయుక్తంగా 2011వ సంవత్సరము సెప్టెంబర్ 29 నుండి ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకమైన నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం నినాదం డోంట్ మిస్ ఎ బీట్‌ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం,గుండెజబ్బుల వలన జరిగే అనర్థాలను, వ్యాధి లక్షణాలను మరియు నివారణపై అవగాహన కల్పించడమే అని అన్నారు.పిడికెడు గుండె మానవుని జీవితాన్ని నిర్దేశిస్తుంది అని అన్నారు.గుండె మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవము.యిది శరీరంలో ఛాతి,ఊపిరితిత్తుల మధ్య వుంటుంది. గుండె ఆక్సిజన్ పోషకాలను రక్తం ద్వారా శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా చేస్తుంది అని అన్నారు.మారిన జీవనశైలి ఆహారపు




అలవాట్ల వలన వయసు లింగభేదము లేకుండ ఎక్కువమంది గుండె సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు.గుండెలోని రక్త నాళాలలోని బ్లాకుల (పూడికలు) వలన రక్త ప్రసరణకు అవరోధం ఏర్పడి రక్తాన్ని గుండె సరఫరా చేయలేకపోతుంది. దీని ఫలితంగా (హార్ట్ ఎటాక్) గుండె పోటు వస్తుంది.వ్యాధి రావడానికి గల కారణాలు.మధుమేహము,బీ. పీ.అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, వత్తిడి ఎక్కువగా ఉండటం, ధూమపానం,మద్యపానము సేవించడం వలన, అధిక కొవ్వు కలిగిన పదార్థాలతో పాటు మైదాతో తయారుచేసిన పదార్థాలు తీసుకోవడం వలన గుండెపోటు వస్తుంది అని అన్నారు.ఈ సందర్భంగా బి.పీ. షుగర్, 2డీ ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ నిర్వాహకురాలు చావ అరుణ మరియు సిబ్బంది, మహిళలు,కాలనీ వాసులతో పాటు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామిరెడ్డి, బాలాజీ అలాగే హాస్పిటల్ ప్రతినిధులు జాకీర్ హుసేన్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ స్టార్ హైస్కూల్‌లో 'అరైవ్ అలైవ్'





**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్నింగ్ స్టార్ హైస్కూల్‌లో 'అరైవ్ అలైవ్' ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు, ట్రాఫిక్ పీఎస్ తిరుమలగిరి అదనపు ఇన్‌స్పెక్టర్ ఐ.వి. రమణయ్య విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, అతివేగానికి దూరంగా ఉండటం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండటం, ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, లేన్ డిసిప్లిన్ వంటి అంశాలను వివరించారు.విద్యార్థులు రోడ్డు భద్రతా రాయబారులుగా మారి తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అల్ఫోసా హ్యారీ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి సంగీతా నెల్సన్ పాల్గొన్నారు.

# 'బికమింగ్ ది డివైన్ యూ' పుస్తకావిష్కరణ




**హైదరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** బల్విందర్‌నాథ్ చాగన్ల రచించిన 'బికమింగ్ ది డివైన్ యూ-అవేకెన్ ది పవర్ విథిన్ టూ ఫైండ్ ట్రూ హ్యాపీనెస్' పుస్తకాన్ని హోటల్ మంగళవారం నాడిక్కడ ఓ హోటల్ లో ఆవిష్కరించారు. నరేన్ గ్రూప్ ఛైర్మన్ నరేంద్ర నాథ్ చాగన్ల ముఖ్య అతిథిగా, నటుడు, మోటివేషనల్ స్పీకర్ కె.వి.ప్రదీప్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. స్వీయ-అవగాహన, ఆధ్యాత్మికత, భావోద్వేగాలు, సంబంధాలు, ధ్యానం, యోగా, నిజమైన ఆనందం వంటి అంశాలపై పుస్తకం రచించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ శిష్యుడు పేరిణి పవన్ కుమార్ బృందం ప్రత్యేక పేరిణి శివతాండవ ప్రదర్శన ఇచ్చారు. అనంతరం పేరిణి పవన్ కుమార్, సంధ్యా పవన్‌లను అతిథులు సత్కరించారు.

# కన్నీటి వేళ.. స్నేహ హస్తం!

**శివ కుటుంబానికి రూ.36 వేల ఆర్థిక చేయూత**
**మేమున్నాం అంటూ మిత్రుల భరోసా**



**చేవెళ్ల, సెప్టెంబరు 29(ప్రజా జ్యోతి):** అకాల మరణంతో విషాదంలో ఉన్న తమ మిత్రుడు శివ కుటుంబానికి ఇంటర్మీడియట్ సహచరులు అండగా నిలిచారు. లక్ష్మారెడ్డిగూడ గ్రామానికి చెందిన శివ ఇటీవల ఆకస్మికంగా మృతిచెందడంతో ఆయన స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. 'మేమున్నాం' అంటూ భరోసా కల్పిస్తూ ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థులంతా స్వచ్ఛందంగా రూ.36 వేల ఆర్థిక సాయం అందించారు. గ్రామ పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో ఈ మొత్తాన్ని శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించి సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బ్యాగరి సుదర్శన్, మహేష్ చారి, ప్రసాద్ గౌడ్, నామా సురేష్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు, నూతన వాటర్ పైప్‌లైన్ పనులు

**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 262 డివిజన్ పరిధిలోని శ్రీ సాయి ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు నిర్మాణం, పాత వాటర్ లైన్ స్థానంలో నూతన పైప్‌లైన్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక నివాసితులు మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కాలనీలో ప్రజలకు ఎదురవుతున్న రోడ్డు, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ముద్దం నర్సింహ యాదవ్ చొరవ తీసుకుని అభివృద్ధి పనులు



చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో భవిష్యత్తులోనూ తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు.ముద్దం నర్సింహ యాదవ్‌కు ఎల్లప్పుడూ కృతజ్ఞతలు ఉంటాయని, భగవంతుడు ఆయనను ఆశీర్వదించాలని శ్రీ సాయి ఎన్‌క్లేవ్ నివాసితులు ఆకాంక్షించారు.

# వాస్తవ వ్యాపార సవాళ్లను అధిగమించడమే లక్ష్యం

**సీఎంఏ చిత్తరంజన్ ఛటోపాధ్యాయ్**

**అడ్వాన్స్డ్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహణ**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** వాస్తవ వ్యాపార సవాళ్లను అధిగమించేందుకు వృత్తిపరమైన పరిజ్ఞానాన్ని వర్తింపజేస్తూ భవిష్యత్తుకు,పరిశ్రమల అవసరాలకు, సాంకేతికతకు అనుగుణంగా సీఎంఏలను తీర్చిదిద్దడం తమ లక్ష్యమని సీఎంఏ చిత్తరంజన్ ఛటోపాధ్యాయ్ తెలిపారు.కాస్ట్ అకౌంటెంట్స్ యాక్ట్ 1959 కింద ఏర్పాటైన ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) ఆధ్వర్యంలో అకడమిక్ విద్యకు, వృత్తిపరమైన ఆచరణకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేందుకు లక్డీకాపూల్‌లోని ఎఫ్‌టీసీసీఐలో ఒక రోజు అడ్వాన్స్డ్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా వృత్తిపరమైన సామర్థ్య నిర్మాణ ప్రయత్నాలలో అడ్వాన్స్డ్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏఎస్టీపీ ఒక ముఖ్యమైన భాగం అన్నారు. ఇది కొత్తగా అర్హత సాధించిన సభ్యులు జ్ఞానాన్ని సామర్థ్యంగా,సామర్థ్యాన్ని వృత్తిపరమైన పని తీరుగా మార్చుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు.ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అనేది పార్లమెంటు చట్టం ద్వారా కాస్ట్ అండ్ వర్క్స్ అకౌంటెంట్స్ యాక్ట్ 1959 కింద ఏర్పాటైన ఒక చట్టబద్ధమైన సంస్థ అన్నారు. దేశవ్యాప్తంగా 130కి పైగా చాప్టర్లు,10 విదేశీ కేంద్రాలు,నాలుగు ప్రాంతీయ కౌన్సిళ్లతో ఇది ప్రపంచంలోనే



Chief Guest CMA Chittaranjan Chattopadhyay (Extreme Right), President, ICMAI; flaked by (L-R) CMA Kirti Gupta, Secretary, ICMAI, Hyderabad Chapter; CMA D. Venkata Ram Babu, Chairman, ICMAI, Hyderabad Chapter & CMA Dr. K.CH.A.V.S.N. Murthy, Central Council Member, ICMAI; addressing the students who underwent the Advanced Skill Training Programme (ASTP), conducted by The Institute of Cost Accountants of India (Statutory Body under an Act of Parliament), Hyderabad Chapter; at the Valedictory today at the FTCCI, Lakdikapul.

అతిపెద్ద కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ల వృత్తిపరమైన సంస్థగా నిలిచిందన్నారు.ఇందులో సుమారు లక్ష మంది అర్హత సాధించిన నిపుణులు ఉండగా,ఏడు లక్షలకు పైగా విద్యార్థులు సీఎంఏ కోర్సును అభ్యసిస్తున్నారన్నారు. విద్యా బోధన, వృత్తిపరమైన ఆచరణ మధ్య అంతరాన్ని తగ్గించడానికి, ముఖ్యంగా కొత్తగా అర్హత సాధించిన సీఎంఏలు, నిపుణులు, విద్యార్థుల కోసం ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ 12 రోజుల అధునాతన నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమం కమ్యూనికేషన్, విశ్లేషణాత్మక ఆలోచన, ప్రెజెంటేషన్, సమస్యల పరిష్కారం, కార్పొరేట్ మర్యాదలు, వృత్తిపరమైన విశ్వాసంతో కూడిన ఆచరణాత్మక, పని ప్రదేశానికి అనువైన నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించిందన్నారు. ఈ శిక్షణ విద్యాపరమైన సాధన నుంచి వృత్తిపరమైన సన్నద్ధత వైపు సాగే పరివర్తనను బలోపేతం




CMA Chittaranjan Chattopadhyay (4th from Left), President, ICMAI; flanked by (L-R) CMA KVN. Lavanya, Treasurer, SIRC-ICMAI; CMA Kirti Gupta, Secretary, ICMAI, Hyderabad Chapter; CMA D. Venkata Ram Babu, Chairman, ICMAI, Hyderabad Chapter; CMA Dr. K.CH. A.V.S.N. Murthy, Central Council Member; CMA Vijay Kiran Agastya, Immediate Past Chairman, SIRC-ICMAI & CMA Khaja Jalal Uddin, Immediate Past Chairman, ICMAI, Hyderabad Chapter; at the Valedictory of the Advanced Skill Training Programme (ASTP), conducted by The Institute of Cost Accountants of India (Statutory Body under an Act of Parliament), Hyderabad Chapter; today at the FTCCI, Lakdikapul.

చేస్తుందన్నారు. తద్వారా సీఎంఏలు తమ పరిజ్ఞానాన్ని వాస్తవ వ్యాపార సవాళ్లకు వర్తింపజేస్తూ పరిశ్రమలకు, సాంకేతికతకు, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుతుందని తెలిపారు. దేశం, వృత్తి పట్ల తనకున్న దీర్ఘకాలిక నిబద్ధతలో భాగంగా సీఎంఏ వృత్తి వృద్ధి, పరివర్తన, ప్రపంచ స్థాయి గుర్తింపు కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌గా ఐఐఎం అహ్మదాబాద్ సంప్రదింపులతో రూపొందించిన 'విజన్ 2047'ను ఐసీఎంఏఐ స్వీకరించిందన్నారు. తన 'కార్పొరేట్ మిత్ర' పథకం ద్వారా ఎంఎస్ఎంఈ రంగానికి తోడ్పాటు అందిస్తోందన్నారు. ఏఎస్టీపీ విజన్ 2047, కార్పొరేట్ మిత్ర వంటి కార్యక్రమాల ద్వారా ఐసీఎంఏఐ వృత్తిపరమైన సామర్థ్యాన్ని పెంపొందిస్తూనే, 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనకు తన వంతు సహకారాన్ని అందిస్తుందన్నారు.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కఠిన చర్యలు

**సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలను గుర్తించి, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు మూడు జోన్లలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించాయి.నేటి ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా 15 అనధికార నిర్మాణాలను గుర్తించి, 15 కూల్చివేతలు చేపట్టగా, 2 నోటీసులు జారీ చేశారు. జోన్ల వారీగా చేపట్టిన కూల్చివేతల వివరాలు: శేరిలింగంపల్లి జోన్: 5,కూకట్‌పల్లి జోన్: 4,కుత్బుల్లాపూర్ జోన్: 6,మూడు జోన్లలోనూ అనధికార నిర్మాణాల గుర్తింపు నుంచి తదుపరి చర్యల వరకు క్షేత్రస్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కొనసాగుతోంది.గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం,అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలకు తీసుకెళ్తున్నారు.ప్రతి గుర్తించిన కేసుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ,సకాలంలో తదుపరి చర్యలు చేపట్టాలని సీఎంసీ కమిషనర్ సంబంధిత బృందాలను ఆదేశించారు.అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు సీఎంసీ పరిధిలో సమన్వయంతో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగనున్నాయి.

# అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

**పూడూరు సొసైటీ చైర్మన్ ఎన్ సుధాకర్ రెడ్డి**



**మేడ్చల్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని పూడూరు సొసైటీ చైర్మన్ ఎన్.సుధాకర్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ఉన్న రైతు వ్యవసాయ సహకార సంఘం 49వ సర్వసభ్య సమావేశం సొసైటీ చైర్మన్ ఎన్.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సొసైటీ డైరెక్టర్లు,సొసైటీ ఎండీ సాయి దత్త చైతన్య,ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ రవి శంకర్,సొసైటీ పరిధిలోని పలువురు రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఎన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ నుండి రుణాలు తీసుకున్న రైతులందరూ సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.తమ సొసైటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన తర్వాత తీర్మానం చేసి వన్ టైం సెటిల్మెంట్ కు అవకాశం ఇవ్వగా రూ.2 కోట్ల వరకు రుణాలు వసూలు అయినట్లుగా తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ వల్ల ఎరువుల కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ప్రభుత్వం దీన్ని తీసేయాలని కోరారు.అలాగే రాష్ట్రంలోని రైతు సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.నా నామినేటెడ్ పద్ధతిలో కాకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో రైతు వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ శ్యామ్ లాల్,డైరెక్టర్లు స్వరూప,మలోత్ రవి,విఠల్ రెడ్డి,వీరేందర్ గౌడ్,చిన్న మల్లేష్,మామిండ్ల శ్రీశైలం,డి విజయ్ కుమార్,అర్జున్, బి.శ్రీనివాస్ గౌడ్,తునికి సత్తెమ్మ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి**

**ఉప్పల్ ,సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి** :జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి, లక్ష్యాన్ని త్వరలోనే 70% దాటించాలని క్షేత్రస్థాయి సిబ్బందిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ధాన్యం కొనుగోలు సన్నాహాలు, రైతుల సంక్షేమంపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. రాబోయే ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడానికి సన్నాహాలను సమీక్షించడానికి జిల్లా అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు (ఏ ఓ స్ ), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ స్ ) కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జుల తో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడ మైనది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలానికి కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని, స్థల సేకరణ, రవాణా ఆలస్యం కాకుండా నివారించేందుకు జిల్లాల్లో ప్రత్యామ్నాయ గోదాములు అదనపు నిల్వ స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్ షీట్లు, సుత్తిలి, మాయిశ్చర్ మీటర్లు (తడి కొలిచే పరికరాలు)ఆటోమేటిక్ క్లీనింగ్ మిషన్లు పూర్తిస్థాయిలో





అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు తగినన్ని వాహనాలను సిద్ధం చేయాలని రవాణా కాంట్రాక్టర్ల ను కలెక్టర్ ఆదేశించారు. అన్-లోడింగ్ వద్ద ఎలాంటి ట్రాఫిక్ నిరీక్షణ, కూలీల కొరత వంటి ఇబ్బందులు లేకుండా గోదాముల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్లతో సమన్వయం చేసుకొని ధాన్యం ఆరబోసుకోవడానికి అదనపు స్థలం కోసం కేంద్రాల సమీపంలో ఉన్న ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఖాళీ స్థలాలను పరిశీలించాలన్నారు. అకాల వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించడానికి వాతావరణ హెచ్చరికలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ ధాన్యం తడవకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగొలు లో ఏవైనా సమస్యలు తలెత్తితే శాంతియుతంగా పరిష్కరించేందుకు అధికారులు, ఇన్‌చార్జులు రైతులతో ఓపికతో, సానుకూలంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని వ్యవసాయ అధికారులు, సిబ్బంది, కాంట్రాక్టర్లను అడుగగా, వారు తెలిపిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని, అదేవిధంగా అవసరమైన మేరకు వ్యవసాయ మిషినరీని అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యపై స్పందించిన మాజీ కార్పొరేటర్

**రోడ్ నంబర్--4లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు.. మరో మూడు పోల్స్ త్వరలో ఏర్పాటు చేస్తామని మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ హామీ**



**అల్వాల్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** అల్వాల్‌లోని జ్యోతినగర్ కాలనీ రోడ్ నంబర్--4లో నెలకొన్న విద్యుత్ సమస్యపై మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ స్పందించారు. కాలనీ వాసులు తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.అధికారుల సహకారంతో రోడ్ నంబర్--4లో రెండు, మూడు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులకు ఇబ్బందులు తొలగాయి. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కాలనీలో ఇంకా అవసరమైన మరో మూడు విద్యుత్ స్తంభాలు కూడా త్వరలో ఏర్పాటు చేయిస్తానని రాజ్ జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ లింగ ఎంపిక చట్ట విరుద్ధం

**ఉప్పల్,సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి** :మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపికను నిరోధించేందుకు అమలులో ఉన్న పీ.సీ.పీ.ఎన్.డీ.టీ. చట్టం, 1994 నిబంధనల అమలు, పర్యవేక్షణపై జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ (పట్టణ స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐ.ఏ.ఎస్., సీనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ కార్యదర్శిగా వ్యవహరించారు. సమావేశంలో పీ.సీ.పీ.ఎన్.డీ.టీ. కార్యక్రమం నోడల్ అధికారి డా. గీతా ప్రసాద్, సైబరాబాద్ మహిళలు బాలల భద్రత విభాగం ఏసీపీ కృష్ణ ప్రసాద్, మేడ్చల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ నరసింహారెడ్డి, కార్పె డియమ్ ఫౌండేషన్ ప్రతినిధి బి. కుమార్ కృపా, డిప్యూటీ జిల్లా ఎక్స్‌టెన్షన్ మీడియా అధికారి వసంతకుమారి తదితరులు పాల్గొన్నారుసమావేశంలో పీ.సీ.పీ.ఎన్.డీ.టీ. చట్టం, నిబంధన లకు అనుగుణంగా మొత్తం 30 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వీటిలో 18 కొత్త దరఖాస్తులు, 12 పునరుద్ధరణ దరఖాస్తులు ఉన్నాయి. సంబంధిత రికార్డులు, నిబంధనలను పరిశీలించిన అనంతరం కమిటీ చర్చించి మొత్తం 30 దరఖాస్తులకు ఆమోదం తెలిపింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ లింగ





ఎంపికకు దారితీసే చర్యలను అరికట్టేందుకు పీ.సీ.పీ.ఎన్.డీ.టీ. చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు. అల్ట్రాసౌండ్, ఇమేజింగ్ కేంద్రాల్లో నిర్వహించే వైద్య పరీక్షలు చట్టబద్ధమైన వైద్య అవసరాలకు మాత్రమే పరిమితం కావాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావులేకుండా సంబంధిత కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సీనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక మాట్లాడుతూ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చట్టవిరుద్ధమైన చర్య అనే విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు, మున్సిపల్ స్థానిక సంస్థలు, మహిళా--శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, అంగన్‌వాడీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థలు, కమ్యూనిటీ సంస్థల సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆడపిల్లల భ్రూణహత్యకు స్వస్తి పలికి, ఆడపిల్లలను రక్షించడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం ద్వారా లింగ సమానత్వాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమావేశంలో పేర్కొన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక చట్టవిరుద్ధమని, పీ.సీ.పీ.ఎన్.డీ.టీ. చట్ట నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# సున్నం చెరువు తిమ్మిడి కుంట అభివృద్ధి పనులపై సమావేశం

**సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన, హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ ఛాంబర్‌లో సీఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్‌తో పాటు సీఎంసీ, హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్‌డఎస్‌బీ సీనియర్ అధికారులు సంయుక్త సమన్వయ సమావేశం నిర్వహించారు. గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనున్న ప్రారంభోత్సవాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు.
సున్నం చెరువు..సున్నం చెరువు వద్ద చేపట్టాల్సిన పలు పనులను అధికారులు సమీక్షించారు. ఇందులో ఇప్పటికే ఉన్న కల్వర్ట్ వరకు సెంట్రల్ మీడియన్‌ను పొడిగించడం, సున్నం చెరువు నుంచి కల్వర్ట్ వరకు ఫుట్‌పాత్‌ను విస్తరించడం, చెరువు పరిసరాల్లో అలంకరణ లైటింగ్ మరియు వీధి దీపాల ఏర్పాటు, అలాగే పర్వత్ నగర్ నుంచి సున్నం చెరువుకు రహదారి కనెక్టివిటీ కల్పించడం వంటి పనులు ఉన్నాయి.తిమ్మిడి కుంట..తిమ్మిడి కుంట వద్ద వెనుక ప్రవేశ ద్వారం నుంచి ఏసీ బస్ స్టాప్ వరకు ఫుట్‌పాత్ కనెక్టివిటీ, చెరువు పరిసరాల్లో అలంకరణ లైటింగ్, సింధు హాస్పిటల్‌కు అనుసంధాన రహదారి మరియు తిమ్మిడి కుంట నుంచి స్మైలైన్ డెంటల్ వైపు ఉన్న అవుట్‌లెట్ డ్రెయిన్‌కు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన పనులను సమావేశంలో సమీక్షించారు.గుర్తించిన అన్ని పనులపై సంబంధిత శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేసి, అవసరమైన చర్యలను వెంటనే చేపట్టి, నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.

# పేద మహిళలకు ఇంటి స్థలాలివ్వాలి

**సర్వే నంబర్ 45లోని ప్రభుత్వ భూమిని పరిశీలించాలి**

**కలెక్టర్‌కు యెంకపల్లి సర్పంచ్ బొమ్మిడి మహిపాల్‌రెడ్డి వినతి**

**చేవెళ్ల, సెప్టెంబరు 29(ప్రజా జ్యోతి):** ఇల్లు లేని పేద మహిళలకు ఇంటి స్థలాలు కేటాయించాలని యెంకపల్లి సర్పంచ్ బొమ్మిడి మహిపాల్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. యెంకపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 45లో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, అర్హులైన మహిళా సంఘాల సభ్యులకు ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మహిళా సంఘాలకు చెందిన పలువురు పేద, నిరుపేద కుటుంబాలకు సొంత ఇళ్లు, ఇంటి స్థలాలు లేవని సర్పంచ్ తెలిపారు. దీంతో వారు కుటుంబాలతో కలిసి నివాసం కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించాలని బాధిత మహిళలు, వారి కుటుంబ సభ్యులు తనను కలిసి కోరుతున్నారని వివరించారు.

**ప్రభుత్వ భూమిని పరిశీలించాలి**

సర్వే నంబర్ 45లోని ప్రభుత్వ భూమిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఇల్లు లేని



అర్హులైన మహిళా సంఘాల సభ్యులను గుర్తించాలని మహిపాల్‌రెడ్డి కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి ఇంటి స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ద్వారా వారికి శాశ్వత నివాస భద్రతతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తన విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.

# తాండూరు పట్టణాన్ని ఆదర్శవంతంగా మారుద్దాం

**పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటన**
**పాఠశాలలు అంగన్వాడీలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే**
**ఎస్ ఐ ఆర్ నమోదులో బిఎల్ఓ ల పాత్రే కీలకం**
**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిదెందుకు అందరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రోజు తాండూరు పట్టణంలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్" కార్యక్రమంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఒకటో వార్డ్ నుండి ఆరో వార్డు వరకు గల ప్రాంతంలో పారిశుధ్య వ్యవస్థ పరిశీలన స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరచడం కోసం అనేక ప్రణాళికలు చేసినప్పటికీ ప్రస్తుతం ఏ మేరకు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయో తెలుసుకోవడం కోసం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని మల్ రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో కలిసి అల్పాహారం చేసి విద్యార్థుల తో ఆప్యాయంగా ముచ్చటించారు. పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు, విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్న భోజనం, తరగతుల నిర్వహణ తదితర అంశాలపై ఎమ్మెల్యే స్వయంగా ఆరా తీశారు. పాఠశాలను తనిఖీ చేసిన క్రమంలో విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, భోజనం నాణ్యత, బోధన, తరగతుల నిర్వహణపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా వార్డుల్లో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు, మురుగు కాలువల శుభ్రత, చెత్త సేకరణ తదితర అంశాలను దగ్గరుండి పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, రోడ్లు, డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు రాత్రి వేళలో ప్రజలకు ఇబ్బంది రాకుండా వీధుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాలతో మందులను పిసికారి చేయించాలన్నారు. మురుగు కాలువల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత వంటి చర్యలను నిరంతరం చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా చేపట్టిన పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పట్టణ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, స్వచ్ఛమైన తాండూరు నిర్మాణంలో



మున్సిపాలిటీకి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. వార్డుల్లో కొనసాగుతున్న సబ్ సెంటర్ ను, అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. అంగన్వాడి టీచర్ అదనంగా బిఎల్ఓ బాధ్యతలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, కమిషనర్ రాకేష్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, వార్డు కౌన్సిలర్ లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యపై స్పందించిన మాజీ కార్పొరేటర్

రోడ్ నంబర్--4లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు.. మరో మూడు పోల్స్ త్వరలో ఏర్పాటు చేస్తామని మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ హామీ



**అల్వాల్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** అల్వాల్‌లోని జ్యోతినగర్ కాలనీ రోడ్ నంబర్--4లో నెలకొన్న విద్యుత్ సమస్యపై మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ స్పందించారు. కాలనీ వాసులు తమ సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అధికారుల సహకారంతో రోడ్ నంబర్--4లో రెండు, మూడు కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులకు ఇబ్బందులు తొలగాయి. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కాలనీలో ఇంకా అవసరమైన మరో మూడు విద్యుత్ స్తంభాలు కూడా త్వరలో ఏర్పాటు చేయిస్తానని రాజ్ జితేందర్ నాథ్ హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

# సుల్తాన్పూర్ పాఠశాలలను సందర్శించిన మండల విద్యాధికారి ఎం. అంజయ్య

రికార్డులు, బోధన విధానం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సూచనలు



**పరిగి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** పరిగి మండల విద్యాధికారి (ఎంఈవో) ఎం. అంజయ్య మంగళవారం సాధారణ తనిఖీలలో భాగంగా సుల్తాన్పూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ అలాగే ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించడంతో పాటు తరగతి గదుల్లో బోధన విధానాన్ని గమనించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు.

అనంతరం జడ్పీహెచ్ఎస్ నంబర్--2 పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రాథమికోన్నత పాఠశాలల గణిత ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశానికి హాజరయ్యారు. సమావేశ నిర్వహణ తీరు, విద్యా ప్రణాళికల అమలు, ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని పరిశీలించి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆహార నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

# జుట్టు తిరుపతి ముదిరాజ్ కుటుంబ సభ్యులతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి,సెప్టెంబర్30 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్ర వాస్తవ్యులు జుట్టు తిరుపతి ముదిరాజ్ నివాసానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం విచ్చేసి ఉప్పనమోని పద్మమ్మ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జుట్టు తిరుపతి ముదిరాజ్ కుటుంబ సభ్యులను,ముఖ్యంగా వారి భార్య పద్మమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై స్టంట్ వేసుకున్న సందర్భంగా వారిని ఆప్యాయంగా పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కుటుంబ సమస్యలు,ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు..అనంతరం స్థానిక సమస్యలు,మండలంలో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు,వారి కుటుంబాలకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీమ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల రమేష్ యాదవ్,అవంచ నరసింహారెడ్డి,చెన్నకేశవులు,డిగ్రీ కృష్ణ,యాదగిరి, సురేష్, ఇంద్రకంటి రాఘవేందర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,మండల నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులున్నారు.

# విధ్యార్థులకు ముత్తూట్ ఎం.జార్జ్ ఎక్సలెన్స్ అవార్డులు



**దోమ సెప్టెంబర్ 29 ( ప్రజాజ్యోతి ) :** ముత్తూట్ గ్రూప్ సామాజిక బాధ్యత ( సిఎస్ఆర్ ) కార్యక్రమాల్లో భాగంగా, ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9 తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు "ముత్తూట్ ఎం. జార్జ్ ఎక్సలెన్స్ అవార్డ్స్" (17వ ఎడిషన్) కార్యక్రమాన్ని మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ముత్తూట్ లెర్నింగ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ పరిధిలోని దోమ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న తొమ్మిదవ తరగతి టాపర్ గా గౌర్వర్ అంకిత్ రావ్, ఎనిమీదవ తరగతి టాపర్ గా అనుజ్ కుమార్ ప్రతిభావంతులని గుర్తించి నగదు పురస్కారాలు, జ్ఞాపికలను అందజేశారు.ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాల్లో భాగంగా ఒక్కో విద్యార్థికి 3,000 నగదు పారితోషికం, జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా ముత్తుట్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. గడిచిన 17 ఏళ్లలో ముత్తూట్ ఫైనాన్స్ ద్వారా 7 రాష్ట్రాల్లో సుమారు 1,500 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు అండగా నిలిచిందని, ఇప్పటివరకు మొత్తం 13,411 స్కాలర్‌షిప్‌లను అందిస్తూ సుమారు 3.75 కోట్ల విలువైన ఆర్థిక సాయాన్ని విద్యాభివృద్ధికి కేటాయించిందన్నారు.అనంతరం హెచ్. మహేష్ బాబు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కమీషనర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, హైదరాబాద్ , ఆచార్య రమేష్ గురూజీ విశిష్ట అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. సామాజిక సేవా రంగాలు (సిఎస్ఆర్ ఫోకస్ ఏరియాస్ )ముత్తూట్ గ్రూప్ తన సిఎస్ఆర్ నిధుల్లో అత్యధిక భాగం (సుమారు 70%) విద్యా రంగానికే వెచ్చిస్తోంది.విద్యతో పాటు ఆరోగ్య సంరక్షణ (ముత్తూట్ స్నేహాశ్రయ ఉచిత హెల్త్ క్యాంప్‌లు), సురక్షితమైన తాగునీటి సదుపాయం, సమాజ అభివృద్ధి కార్యక్రమాలను కూడా సంస్థ నిరంతరం నిర్వహిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్,తల్లి తండ్రులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం

**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజోతి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తలకొండపల్లి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది.మండల కేంద్రంలోని దేవకి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్,చదువుల తల్లి సరస్వతి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదన్నారు.గురువు లేని విద్య లేదని,గురువే విద్యార్థి భవిష్యత్తుకు మార్గదర్శి అని కొనియాడారు.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమని తెలిపారు.విద్యార్థుల్లో నైతిక విలువలు,క్రమశిక్షణ,సామాజిక బాధ్యత పెంపొందించడంలో ఉపాధ్యాయులే కీలకమన్నారు. మండలంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు.విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.తలకొండపల్లి మండలంలో విద్యాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం 25



ఎకరాలలో తలకొండపల్లిలో రూ.220 కోట్లు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపడుతున్నట్లు వారు గుర్తు చేశారు.అనంతరం మండలంలోని వివిధ పాఠశాలల్లో విశిష్ట సేవలు అందించిన 26 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు.వారందరినీ వేదికపై శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు,ప్రశంసా పత్రాలు అందజేశారు.మండలంలో హైస్కూల్ విభాగంలో 12 మంది ఉపాధ్యాయులకు మరియు ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాల విభాగంలో 8 మంది ఉపాధ్యాయులను సత్కరించారు.అలాగే ప్రైవేట్ పాఠశాలల విభాగంలో 6 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి వారికి మెమొండో అందజేసి శాలువాతో సన్మానించారు.ఆదర్శ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం చేశారు.పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ ప్రత్యా నాయక్,డిసిసి ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,డిసిసి ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దోమ మోహన్ రెడ్డి,తలకొండపల్లి తహాసిల్దార్ కే.రమేష్ కుమార్,ఎంఈఓ చాంప్లానాయక్,ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీమ్,చెర్ల వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల రమేష్ యాదవ్,డేవిడ్ ఆవంచా నర్సింహారెడ్డి,డిగ్రీ కృష్ణ చెన్నకేశవులు,జుట్టు తిరుపతి ముదిరాజ్,రమేష్,ఆరీఫ్ గణేష్,వివిధ గ్రామాల జిల్లా పరిషత్ మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,నాయకులు యువకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI

# నాచారంలో ముగ్గురు నకిలీ వైద్యులు అరెస్ట్




**నాచారం, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:** నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చెల్లుబాటు అయ్యే వైద్య అర్హతలు, రిజిస్ట్రేషన్, అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తున్న ముగ్గురు నకిలీ వైద్యులను ఎస్‌ఓటీ, నాచారం పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో మల్లాపూర్‌లోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. చాందియానగర్‌లోని నవోదయ ఫస్ట్‌ఎయిడ్ సెంటర్‌లో వైద్యుడిగా చలామణి అవుతున్న మహ్మద్ ఇస్మాయిల్ (49)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి స్టెతస్కోప్, బీపీ మీటర్, థర్మామీటర్ స్వాధీనం చేసుకున్నారు. వెంకటరమణ కాలనీలోని రుధిక్షా మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌లో వైద్య సేవలు అందిస్తున్న గంగుల సాయి తేజ (34)ను అదుపులోకి తీసుకుని, ప్రిస్క్రిప్షన్ బుక్, బీపీ మెషిన్, స్టెతస్కోప్, థర్మామీటర్‌తో పాటు పలు ఇంజెక్షన్లు, సిరంజీలు, వ్యాక్సిన్లు స్వాధీనంచేసుకున్నారు .సూర్యనగర్‌లోని వెంకటేశ్వర ఫస్ట్‌ఎయిడ్ సెంటర్‌లో వైద్య సేవలు అందిస్తున్న పుల శ్రీనివాస్ (50)ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి డిజిటల్ బీపీ మెషిన్, స్టెతస్కోప్ స్వాధీనం చేసుకున్నారు పోలీసు సిబ్బంది మఫ్టీలో రోగులుగా వెళ్లి డెకాయ్ ఆపరేషన్ నిర్వహించగా, ముగ్గురూ సరైన వైద్య అర్హతలు, అనుమతులు లేకుండానే చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. నిందితుల పై బీఎన్ఎస్ సెక్షన్లతో పాటు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ చట్టం కింద కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

# జోషీస్ విద్యా నికేతన్ క్రీడా మైదానంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు బెదిరింపులు -- పోలీసులకు ఫిర్యాదు

**ఉప్పల్ సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి ) :**ఉప్పల్‌లోని జోషీస్ విద్యా నికేతన్ పాఠశాల క్రీడా మైదానంలో ఎస్ జి ఎఫ్ క్రీడా సాధనకు వచ్చిన సుమారు 30 పాఠశాలల విద్యార్థులు, పి ఈ ఉపాధ్యాయులు, సిబ్బందిని పి. రామరాజు అనే వ్యక్తి దూషించి, బెదిరించినట్లు పాఠశాల చైర్మన్ శ్రీ జగదీష్ జోషీ ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యాశాఖ అనుమతితో 28 వ తేదీన నిర్వహిస్తున్న క్రీడా సాధన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకుని మైదానానికి చేరుకున్న చైర్మన్‌ను కూడా నిందితుడు అసభ్య పదజాలంతో దూషించి, దాడికి యత్నించినట్లు తెలిపారు.ఈ ఘటనతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిలో భయాందోళనలు నెలకొన్నాయని, గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినట్లు చైర్మన్ పేర్కొన్నారు.ఈ ఘటనపై విచారణ జరిపి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# రైతులకు అండగా ఉంటాం

సొసైటీ సర్వసభ సమావేశంలో కరుణ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన సొసైటీ సర్వసభ సమావేశంలో నూతన చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువుల లభ్యత, ధాన్యం కొనుగోళ్లు, క్రాప్ లోన్లు, గోల్డ్ లోన్ల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సొసైటీ తరఫున అండగా ఉంటామని పేర్కొన్నారు. సొసైటీ బ్యాంకు ఈ సంవత్సరం లాభాల దేశంలో ఉందని పేర్కొన్నారు. రైతులకు పెట్లైజర్ గురించి యాప్ లో బుక్ చేసుకోవడానికి ఇబ్బందిగా ఉంది కానీ దాని ద్వారా అవకతవకలు జరగకుండా ఉంటుందని దాన్ని జాగ్రత్తగా అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వెంకటయ్య రాజశేఖర్ బందప్ప ఫరూక్ నరేష్ సొసైటీ సిబ్బంది సొసైటీ డైరెక్టర్లు మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా శ్రీపతి నరసయ్య

కుల వివక్షత లేని సమాజ నిర్మాణానికి కృషి నియామక పత్రం అందజేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** జాతీయ మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడిగా శ్రీపతి నరసయ్య నియమితులయ్యారు. ఈ మేరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నరసయ్యకు నియామక పత్రాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ కుల వివక్షతకు తావులేని సమాజ నిర్మాణం, మాదిగల సమగ్ర అభివృద్ధి, పీడిత వర్గాల విముక్తి లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం మందకృష్ణ మాదిగ చూపిన ఉద్యమ బాటలోనే తనవంతు బాధ్యతగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మాదిగ ఉద్యోగులతో పాటు మాదిగల సర్వతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కుల వివక్షత లేని సమాజ స్థాపన, సమాన హక్కుల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ కోర్ కమిటీ అధ్యక్షుడు బొంత యేసుదాసు, జాతీయ అధ్యక్షుడు బిక్షాలు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మందా దేవేంద్ర ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు చెంబట్టి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రీతోనే రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి

తలకొండపల్లి ఏవో రేణుక చక్రవర్తి




**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజోతి):** రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సబ్సిడీలు,పంటల బీమా,ఎరువులు,విత్తనాలు,ఇతర వ్యవసాయ సేవలను పారదర్శకంగా అందించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు రిజిస్ట్రీ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయని తలకొండపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిణి వి. రేణుక చక్రవర్తి తెలిపారు.మండలంలో ఇప్పటికే 77 శాతం రైతు రిజిస్ట్రీ పూర్తయిందని,మిగతా రైతులు కూడా త్వరగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.రైతుల భూముల వివరాలు,పంటల సమాచారాన్ని డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా అర్హులైన రైతులకు ప్రయోజనాలు నేరుగా అందుతాయని పేర్కొన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు తమ ఆధార్ కార్డు,ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్,పట్టాదారు పాస్‌బుక్‌తో సమీపంలోని గ్రామ వ్యవసాయ విస్తరణాధికారిని లేదా మీ–సేవా కేంద్రాన్ని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.రైతు రిజిస్ట్రీలో నమోదుతో పంటల నమోదు,పంటల బీమా ప్రక్రియలు సులభతరం కానున్నాయని,ఎరువుల బుకింగ్ యాప్‌లో భూముల వివరాలను ప్రదర్శించేందుకు రైతు రిజిస్ట్రీ ఐడి తప్పనిసరి కానుందని,సబ్సిడీల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని ఆమె తెలిపారు.భవిష్యత్తులో వ్యవసాయ సేవలను వేగంగా పొందేందుకు రైతు రిజిస్ట్రీ ఉపయోగపడుతుందని,మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆసుపత్రి ఆవరణలో డబ్బాల తొలగింపు మున్సిపాలిటీ ఎదుట బీజేపీ ధర్నా




**ఆమనగల్లు,సెప్టెంబర్ 30 (ప్రజాజోతి):** ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 40 ఏళ్లుగా చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేసి, డబ్బాలను తొలగించడం అన్యాయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ నేత తల్లోజు ఆచారి అన్నారు.మున్సిపల్ సిబ్బంది నిన్న ఆసుపత్రి ఆవరణలోని డబ్బాలను తొలగించడంతో జీవనోపాధి కోల్పోయిన బాధితులకు అండగా తల్లోజు ఆచారి, బాధితులతో కలిసి మంగళవారం ఆమనగల్లు పురపాలక సంఘ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ గతంలో షాద్‌నగర్ రహదారిపై చిరు వ్యాపారుల డబ్బాలను తొలగించినప్పుడు కూడా ప్రత్యామ్నాయ స్థలం చూపలేదని, దీంతో పలువురు వలస వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆసుపత్రి వద్ద కూడా అదే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.చిరు వ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని డబ్బాల తొలగింపునకు ముందు సమాచారం ఇవ్వడంతో పాటు వెంటనే ప్రత్యామ్నాయ స్థలాలు, సౌకర్యాలు కల్పించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కండె హరప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గీతా ఆచారి, కౌన్సిలర్లు సునీత ప్రశాంత్ నాయక్, మొక్తాల వెంకటయ్య, నిరంజన్ నాయక్, మాజీ కౌన్సిలర్లు కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్, కృష్ణా నాయక్, శ్రీశైలం యాదవ్, కో–ఆప్షన్ సభ్యులు అల్లాజీ గౌడ్, కండె భాస్కర్, పార్లమెంట్ బీజేవైఎం కో–కన్వీనర్ రవి రాథోడ్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, వడ్డే రాజు, గోరటి భరత్, ఎర్రవోలు కృష్ణ, బైకనీ అశోక్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# సాధారణంగా మండల సర్వసభ్య సమావేశం

అధికారులు సర్పంచ్లతో సమన్వయంతో పనిచేయాలి

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి




**తాండూరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :–** తాండూరు మండలం సర్వసభ్య సమావేశం సాధారణంగా జరిగింది. మండలానికి చెందిన పలు గ్రామాల సర్పంచులు వివిధ శాఖల అధికారులతో స్థానిక ఎంపీడీవో విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి తోడ్పడును అందించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ముఖ్యంగా మంచినీటి, విద్యుత్తు సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా మంజూరైన డ్వాక్రా భవనాలు ఇతర అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ప్రత్యేక అధికారి ఎమ్మెల్యే సత్తార్ పలు గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ముగ్గురు నేరస్తుల అరెస్ట్

10 తులాల బంగారం

రూ 1లక్ష నగదు స్వాధీనం

వివరాలు వెల్లడించిన తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య



**తాండూరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి:–** తాండూరు పట్టణంలో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు నేరస్తుల తాండూర్ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అదుపు తీసుకున్న నేరస్తుల నుంచి 10 తులాల బంగారు ఆభరణాలు, రూ.1 లక్షల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. మంగళవారం రోజు తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ తాండూర్ పట్టణం గాంధీనగర్‌కు చెందిన అబ్దుల్ జహీర్ తన భార్యతో కలిసి కర్ణాటక రాష్ట్రానికి వెళ్లారు. అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణంలో ఫోన్‌లో పరిశీలించగా ఇంటి వద్ద ఉన్న సీసీ టీవీ లో ఇద్దరు వ్యక్తులు అనుమాన స్పందనగా కనిపించినట్లు గుర్తు చేశారని చెప్పారు. ఇంటికి వచ్చి పరిశీలించగా ఇంట్లో ఉన్న బంగారం నగదు దోచుకెళ్ళినట్లు గుర్తించిన సదరు వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా మంగళవారం ఉదయం తాండూర్ బస్ స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చిందని చెప్పారు.

అదుపులోకి తీసుకున్న నేరస్తులను రిమాండ్కు తరలించనట్లు చెప్పారు.ఈ సమావేశంలో పట్టణ సిఐ పరమేశ్వర్ గౌడ్,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీసీ శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.5 కోట్ల అవసరం..?

తాండూర్‌లో బీసీల ఆత్మగౌరవ దీక్ష చేపట్టిన రాజ్ కుమార్

బిసిలకు రాజ్యాధికారం వద్దా!

సమాధుల వద్ద అభివృద్ధి కోసం దీక్షలా!

చర్చించుకుంటున్న పలువురు మేధావులు





**తాండూరు సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి :–** తాండూర్ పట్టణంలోని బిసి ల శ్మశాన వాటికల ప్రాంగణములో వివిధ అభివృద్ధి పనులు చేయడం కోసం ఐదు కోట్ల ప్రభుత్వ నిధులు అవసరమని తాండూర్ నియోజకవర్గం బీసీ సంఘం కన్వీనర్ కందుకూరు రాజకుమార్ తాండూర్ పట్టణం బస్ స్టేషన్ అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. మంగళవారం రోజు బిసిల ఆత్మగౌరవ దీక్ష పేరుతో చేపట్టిన అంశంపై పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. బీసీ కులాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వం పై పోరాటం చేయాల్సిన బిసి సంఘ నాయకులు స్మశాన వాటికల అభివృద్ధి కోసం ఐదు కోట్ల నిధులు అవసరమని దీక్షలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తాండూర్ నియోజకవర్గంలో చదువుకున్న ఎంతోమంది నిరుద్యోగులకు శాశ్వత ఆదాయం వచ్చే విదంగా ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాల్సింది పోయి స్మశాన వాటికల అభివృద్ధి పేరుతో దీక్షలు ఏమిటంటూ గుసగుసలాడుతున్నారు. కేవలం రాజకీయ నాయకులు లబ్ధి పొందేలా ఈ డిమాండ్ ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. ఓవైపు బీసీలకు రాజ్యాధికారం కావాలంటూ ధర్నాలు రాస్తారోకోలు చేసిన సమయాలు సందర్భాలు ఎటుపోయాయని ప్రశ్నిస్తున్నారు. కేవలం బీసీల స్మశానవాటికలు రూ 5 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తే బీసీలకు ఏ విధమైన లబ్ధి చేకూరుతుందో కూడా చెప్పాలంటూ బీసీ సంఘం నాయకులను పరోక్షంగా ప్రశ్నిస్తున్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన నూకం శేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 30 (ప్రజాజోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నూకం శేఖర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు.ఈ విషాద వార్తను స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే నూకం శేఖర్ నివాసానికి వెళ్లారు.శేఖర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.జరిగిన విషాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుని కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.నూకం శేఖర్ మరణించడం చాలా బాధాకరమని,కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,పార్టీ కార్యకర్తల కుటుంబం అంటే తమ కుటుంబమేనని అన్నారు.వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయ సహకారాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందజేశారు.తధానంతరం ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ రూ.5వేలు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి రూ.5వేలు,మాజీ మండల అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి రూ.5వేలు చొప్పున మొత్తం రూ.15వేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ ప్రత్యా నాయక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,డీసీసీ ఉపాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దోమ మోహన్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీమ్,చెర్ల వెంకటరెడ్డి,సీనియర్ నాయకులు పయ్యావుల రమేష్ యాదవ్,డేవిడ్,ఆవంచా నర్సింహారెడ్డి,డిగ్రీ కృష్ణ,చెన్నకేశవులు, అజీజ్,ఆరీఫ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపై స్టేట్ ఎగ్జికుటీవ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి ఫైర్

**పాలన చేతగాకే.. చిల్లర రాజకీయాలని సెటైర్**

**సీఎం స్థాయికి దగ్గట్లు రేవంత్ మాట్లాడాలని కౌంటర్**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):** స్వార్థ రాజకీయాల కోసం విభజించి పాలించే నీచమైన సంస్కృతి కాంగ్రెస్ పార్టీదేనన్నారు బీజేపీ స్టేట్ ఎగ్జికుటీవ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి. నిన్న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో దేవుళ్ల నుద్దేశించి పేదల దేవుడు శివుడు,సంపన్నుల దేవుడు శ్రీరాముడంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. తీవ్రంగా ఖండించారు. కులం, మతమేకాదు, ప్రాంతాలనే కాదు ఏకంగా దేవుళ్లను సైతం విభజించి పాలించే దౌర్భాగ్యమైన సంస్కృతికి కాంగ్రెస్ తెరలేపిందన్నారు. నిన్న ఢిల్లీలో రేవంత్ రెడ్డి మాటల్లో అది మరోసారి రుజువైందని మండిపడ్డారామె.స్థాయికి తగ్గట్లు మాట్లాడండి
శివుడు పేదల దేవుడు,రాముడు సంపన్నుల దేవుడంటూ రేవంత్ రెడ్డి తెలిసి మాట్లాడుతున్నారో.ఏదోటి మాట్లాడి హైలెట్ అవుదామనుకుంటున్నారో తెలియదుగానీ మీ మాటల వల్ల తెలంగాణ ప్రతిష్టకు భంగం కలుగుతోందన్నారు.ఓ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు.ఓ ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మాట్లాడే మాటలేనా? నిలదీశారు కీర్తిరెడ్డి. ప్రభావం కోల్పోయే ప్రతిసారీ ఇదే తీరు,దేవుడంటేనే లోక కళ్యాణం కోరేవాడు తప్పితే మీరు చెప్పనట్లు ద్రవిడులకు ఓదేవుడు ఇతరులకు ఓదేవుడంటూ ప్రత్యేకంగా పేదల దేవుడు,సంపన్నుల దేవుళ్లే లేరన్నారు.కాంగ్రెస్ స్వార్థ రాజకీయాల కోసం దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తోందన్న కీర్తిరెడ్డి వారి పార్టీకి ప్రజాదరణ తగ్గుతున్న ప్రతిసారి ఇలాంటి వ్యాఖ్యలు చేసి పబ్బం గడుపుకోవడం ఆపార్టీ నేతలకు అలవాటేనన్నారామె.వీళ్లకు అలవాటే..గతంలో ఇదేపార్టీలో ఉన్ననేత దేవాదాశాఖ మంత్రిగా ఉండి జైశ్రీరామ్ అంటే పైసలొస్తాయా? అన్న విషయాన్ని ఈసందర్భంగా గుర్తుచేసిన కీర్తిరెడ్డి.ఇప్పుడే ఏకంగా సీఎంయే శివుడు పేదల దేవుడు శ్రీరాముడు సంపన్నుల దేవుడంటూ మాట్లాడటం సరికాదన్నారు.ఇన్నాళ్లూ.. ఉత్తర భారతం దక్షిణ భారతమని, సంపన్నులు పేదలనీ, విభజించి పాలించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఇంకాస్త దిగజారి కోట్లాదిమంది ప్రజల ఆర్యాధ్య దైవాలకు విభజించి పార్టీలకు , వర్గాలకు అంటగడుతున్నారని ఫైర్ అయ్యారు.

పాలన చేతగాకే ఇదంతా..!

రాముడిని ఒక పార్టీకి,శివుడిని మరో వర్గం వారని మాట్లాడటం సబబు కాదని హితవు పలికారు. సీఎం రేవంత్ కు చిత్తశుద్ది ఉంటే.దేవుళ్లను రాజకీయ మైక్రోఫోన్‌గా మార్చడం కాదు.ఇచ్చిన హామీలు ఎలా నెరవేర్చాలి, నమ్మిన ప్రజలకు ఇచ్చిన మాటలు ఎలా నిలబెట్టుకోవాలో, ప్రజల సమస్యలు ఎలా పరిష్కరించాలన్న అంశాలపై మాట్లాడాలని సూచించారు.

# కవిత ఓటు ఎవరికి చేటు



**హైదరాబాద్ :** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తెలంగాణలో జరిగే అన్ని ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. కవిత పోటీ చేయడం వల్ల ఏ పార్టీకి లాభం? ఎవరికి నష్టం? అసలు కవిత పార్టీ అనుకున్న స్థాయిలో ఓట్లను సాధిస్తుందా? అన్న దానిపైన ప్రస్తుతం చర్చ జరుగుతుంది. త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, తర్వాత జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లోనూ తెలంగాణ రక్షణ సేన అభ్యర్థులు బరిలో ఉంటారని కవిత ప్రకటించారు. దీంతో ఎవరి ఓట్లకు గండి కొట్టనున్నారన్న హాట్ టాపిక్ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో నడుస్తుంది. కల్వకుంట్ల కవిత తన సరికొత్త రాజకీయ ప్రయాణంలో 'సామాజిక తెలంగాణ' సాధించడమే తన ప్రధాన లక్ష్యం అని ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత, ఆమె తెలంగాణ రక్షణ పేరుతో సరికొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆశించిన ఆశయాలు నెరవేరలేదని, భౌగోళిక తెలంగాణ సిద్ధించినప్పటికీ సామాజిక తెలంగాణ ఇంకా సాకారం కాలేదని ఆమె పేర్కొన్నారు.ఆమె తన కొత్త పార్టీ ద్వారా ఎన్నికల్లో పోటీ చేసి ఏమి చేయాలనుకుంటున్నారనే దానికి సంబంధించిన ముఖ్యమైన ఐదు గ్యారెంటీలు కూడా ప్రకటించారు. ప్రైవేట్ స్కూళ్లలో సైతం నాణ్యమైన, ఉచిత విద్యను అందించడం. దీర్ఘకాలిక వ్యాధులతో సహా అన్ని రకాల రోగాలకు పూర్తి ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించడం. యువతలో స్వయం ఉపాధి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి స్టార్టప్‌లకు తగిన నిధులు అందించడం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతులకు ప్రత్యేక సహాయక డెస్క్‌లను ఏర్పాటు చేసి, 'రైతే రాజు' అనే నినాదాన్ని నిజం చేయడం.వెనుకబడిన తరగతులకు, మహిళలకు, యువతకు రాజకీయంగా, సామాజికంగా సమాన అవకాశాలు కల్పించడం వంటి నినాదాలతో ఎన్నికలకు కవిత పార్టీ వెళ్లనుంది.. ఆమె నాయకత్వంలోని పార్టీ రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థలు, ఉప ఎన్నికలతో పాటు 2029 సార్వత్రిక ఎన్నికల్లోనూ పూర్తిస్థాయిలో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ లక్ష్యమని ప్రకటించారు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు మరియు ఖైరతాబాద్ ఉప ఎన్నికల వంటి స్థానిక పోరులో అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా ప్రజాక్షేత్రంలో తమ పట్టును బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నారు.రాష్ట్ర హక్కుల పోరాటం: కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో రాష్ట్రాలకు సమాన అధికారాలు ఉండాలని, ప్రజాస్వామ్య ఫ్రంట్‌గా ఏర్పడి ప్రజల నిజమైన ఆకాంక్షల కోసం పోరాడాలని కవిత లక్ష్యంగా పెట్టుకున్నారు. తమ అభ్యర్థులు ఖచ్చితంగా బరిలో ఉంటారని, అయితే ఎన్నికల్లో గెలుపోటములను పక్కన పెట్టి బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా తాను ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు. మరొకవైపు తన కుటుంబ ఆస్తుల వివరాలను ప్రతి ఏడాది ప్రకటించాలని కవిత నిర్ణయించుకోవడం మరొక విశేషం. మొత్తం మీద ఎవరి ఓట్లకు కవిత గండి కొడతారన్నది రానున్న కాలంలో తేలనుంది

# 'ప్రతిపక్షాలు విచ్ఛిన్నకర రాజకీయాలు మానుకోండి'

**రాజన్న సిరిసిల్ల:** రాష్ట్రంలో ఆర్థిక భారం ఉన్నప్పటికీ ప్రజలపై ఒక్క రూపాయి పన్నుల భారం వేయకుండా ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని పరుగులు తీయిస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి సిరిసిల్లకు రానున్న నేపథ్యంలో, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి "ఛలో సిరిసిల్ల" ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ?రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో గడిచిన 33 నెలలుగా తెలంగాణలో ప్రజాపాలన సాగుతోంది. ఇచ్చిన మాట ప్రకారం రైతాంగం, చేనేత-కార్మికులు, విద్యార్థుల సంక్షేమానికి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.?ప్రతిపక్షాల కుళ్ళు రాజకీయం: రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సింది పోయి విచ్ఛిన్నకర విధానాలను అవలంబిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. వర్షాలు పడకపోయినా, ఎల్ నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడినా, సంక్షేమ పథకాలపై కోర్టు స్టే వచ్చినా సంతోషపడే నీచమైన రాజకీయ సంస్కృతి బీఆర్ఎస్ ది అని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పుడు అందరూ కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి నిధులు తీసుకురావాల్సి ఉండగా, ప్రతిపక్షాలు దానిపై కూడా చవకబారు రాజకీయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రజలు, ప్రభుత్వం పూజలు చేస్తూ పాజిటివ్‌గా ముందుకు వెళ్తుంటే, ప్రతిపక్షాలు మాత్రం నెగెటివ్ ఆలోచనలతో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపక్షాలకు జ్ఞానోదయం కలిగించేలా, రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా ముఖ్యమంత్రి సిరిసిల్ల వేదిక నుంచే ఒక

## పొంగులేటిపై చర్యలకు సిద్ధమేనా

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ నేతలు చేపట్టిన ఆందోళన చర్చనీయాంశమైంది. తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన ఈడీ విచారణపై ఆరా తీస్తామంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున ఈడీ ఆఫీసు ముట్టడికి ప్రయత్నించారు. రెండేళ్ల క్రితం జరిగిన సోదాలపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలు తమకు చెప్పాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు.సోమవారం ఉదయం ఈడీ కార్యాలయం బయట బీఆర్ఎస్ నేతలు బైఠాయించి నినాదాలు చేస్తుండటంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆందోళనలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, ఎమ్మెల్సీలు శంబిపూర్ రాజు, నవీన్ కుమార్ తదితరులు పాల్గొని పోలీసుల తీరుపై వాగ్వాదానికి దిగారు. అయితే, ఆ తర్వాత పోలీసుల అనుమతితో ఒక ప్రతినిధి బృందం ఈడీ అధికారులను కలిసే అవకాశం కల్పించారు. అయినా హడావుడి కోసం రోడ్డుపై బైఠాయించి ధర్నాచేసారు. కాంగ్రెస్ మంత్రులకు ఒక రకమైన న్యాయం, ప్రతిపక్ష నేతలకు మరో రకమైన న్యాయం జరుగుతోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ లో విమర్శలు చేశారు.చట్టబద్ధంగా నడిచే కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరులో జోక్యం చేసుకునే హక్కు ఏ రాజకీయ పార్టీకి ఉండదు. దర్యాప్తు ఏ దశలో ఉందనే అంశాలను బహిర్గతం చేయాల్సిన బాధ్యత ఈడీకి ఉండదు. కానీ, కేవలం రాజకీయంగా ప్రత్యర్థులను ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో, తాము చెప్పినట్టుగానే దర్యాప్తు సంస్థలు పనిచేయాలని బీఆర్ఎస్ నేతలు ఒత్తిడి తెస్తుండటం విచిత్రంగా ఉందన్న వాదన వినిపిస్తోంది. ఒకవైపు సొంత పార్టీ నేతలు ఎదుర్కొంటున్న కేసుల విచారణ సమయంలో దర్యాప్తు సంస్థలను తప్పుపట్టిన గులాబీ నేతలు, ఇప్పుడు ఇతర పార్టీల నేతల విషయంలో తామే జ్యుడీషియరీగా మారిపోయి తీర్పులు చెప్పాలని చూస్తున్నారని అంటున్నారు.

## సరికొత్త రికార్డు క్రియేట్ చేస్తున్న రియల్ ఎస్టేట్

**హైదరాబాద్ :** ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన ప్రతిష్ఠాత్మక ఏడవ అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ కు హైదరాబాద్ నగరం ఆతిథ్యమిచ్చి సరికొత్త రికార్డు సృష్టించింది. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ అంతర్జాతీయ సదస్సు భారతదేశంలో జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. 2026 సెప్టెంబర్ 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ గ్లోబల్ ఈవెంట్‌కు అమెరికా, యూకే, యూఏఈ, సింగపూర్ సహా ప్రపంచవ్యాప్తంగా 35కు పైగా దేశాల నుంచి 1500 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు, పరిశ్రమల అధినేతలు, డెవలపర్లు , గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ నిపుణులు హాజరయ్యారు.ది డోర్ టు వాట్ హ్యాపెన్స్ నెక్స్ట్ అనే ప్రధాన థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సులో రియల్ ఎస్టేట్ రంగంలో రాబోయే ఊహించని మార్పులు, ప్రపంచ ఆర్థిక ప్రాధాన్యతలు , అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ప్రాప్‌టెక్ , డీప్‌టెక్, సుస్థిర పర్యావరణ అభివృద్ధి వంటి కీలక అంశాలపై అంతర్జాతీయ నిపుణులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సదస్సు కేవలం చర్చలకే పరిమితం కాకుండా.. అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్, ప్రాప్‌టెక్ అండ్ ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో అనే మూడు ప్రధాన విభాగాలు ఒకే వేదికపై కొలువుదీరి సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ చారిత్రాత్మక వేదికపై నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్-ఇండియా ఛైర్మన్ సుమంత్ రెడ్డి ప్రస్తుతం భారతదేశానికి చెందిన డెవలపర్లు, రియల్టీ నిపుణులు ,మౌలిక వసతుల ప్రాజెక్టులు అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో రూపుదిద్దుకుంటున్నాయని అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఐఆర్ఈసీ సదస్సు భారతీయ రియల్ ఎస్టేట్ సత్వర పురోగతిని, మన దేశ నిర్మాణ రంగ సామర్థ్యాన్ని ప్రపంచ వేదికపై సగర్వంగా చాటిచెప్పేందుకు ఒక ఉత్తమ వేదికగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే ఎఫ్ఐఇఅ 2026 ఛైర్ శైలేందర్ సింగ్ ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సరికొత్త ఆవిష్కరణలు, అంతర్జాతీయ పెట్టుబడులతో భారతదేశాన్ని అనుసంధానించే అత్యుత్తమ గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం అని స్పష్టం చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు విజయవంతంగా ముగియడంతో అంతర్జాతీయ మ్యాప్‌లో హైదరాబాద్ కీర్తి ప్రతిష్టలు మరోస్థాయికి చేరడమే కాకుండా, రాబోయే రోజుల్లో భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోకి, ముఖ్యంగా తెలంగాణ ఇన్‌ఫ్రా విభాగానికి వందలాది కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పారేందుకు మార్గం సుగమమైందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

## గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు

**నర్సింహులపేట:** గుడుంబా తయారీ, విక్రయాలపై నర్సింహులపేట పోలీసులు కొరడా ఝుళిపించారు. కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం గోపా తండా గ్రామపంచాయతీ పరిధిలోని చింతల తండా, అమిరియా తండా, కొత్త తండాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 2 వేల లీటర్ల బెల్లం వాష్‌ను పోలీసులు ధ్వంసం చేశారు. అలాగే 3 క్వింటాళ్ల నల్ల బెల్లం, 40 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 15 మంది వ్యక్తుల వద్ద ఈ పదార్థాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తుల పూర్వ నేర చరిత్ర, బైండ్‌ఓవర్ వివరాలను పరిశీలించి, చట్ట ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ దాడుల్లో తొర్రూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గణేష్‌తో పాటు సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నరసరావుపేటలో యువకుడు దారుణ హత్య

**పల్నాడు:** నరసరావుపేట కాసు బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ లో అర్ధరాత్రి యువకుడు హత్య కు గురయ్యాడు. రాయితో తలపై కొట్టి గుర్తుతెలియని దుండగులు హత్య చేసారు. మృతుడు నరసరావుపేట పెదచెరువుకు చెందిన తాపిమేస్త్రీ రాజేష్ 36 గా గుర్తించారు. గత రాత్రి షాపింగ్ కాంప్లెక్స్ లో రాజేష్ మద్యం సేవించి నిద్రపోయాడు. మృతుని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కేటీఆర్ హయాంలో దళితులకు అన్యాయం

**రాజన్న సిరిసిల్ల:** సిరిసిల్ల నియోజకవర్గంలో దళితులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ ఏనాడు పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ నెల 30న సిరిసిల్లలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర, భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ? 2014 నుంచి 2023 వరకు పదేళ్ల పాటు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని భావించామని, కానీ క్షేత్రస్థాయి పరిస్థితి వేరుగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సభ ఏర్పాట్ల నిమిత్తం గడిచిన వారం రోజులుగా సిరిసిల్లలో పర్యటిస్తుంటే తమ సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి విజ్ఞప్తులు చేస్తున్నారని తెలిపారు.?ముఖ్యంగా దళితులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై కేటీఆర్‌కు ఎలాంటి చిత్తశుద్ధి లేదని స్థానిక సంఘటనలు స్పష్టం చేస్తున్నాయని ఆరోపించారు. సిరిసిల్లలో కరకట్ట నిర్మాణంతో పాటు సీవరేజ్ ప్లాంట్ నిర్మాణం వల్ల దళితులకు కేటాయించిన దాదాపు 300 ఎకరాల అసైన్డ్ భూములు సాగుకు నోచుకోకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోవడంతోనే, నేడు ప్రజలు తమ వద్దకు వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని పేర్కొన్నారు.?సిరిసిల్ల నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ నెల 30న బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరగనున్న ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు, దళితులు, బలహీన వర్గాలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.